ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 26 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 09 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వచ్చే నెల మూడో తేదిన మంత్రి వర్గ విస్తరణ ?



### పెట్టుబడులే లక్ష్యంగా..

# జపాన్ పర్యటన



**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. దాదాపు ఎనిమిది రోజులపాటు జపాన్ పర్యటనలో ఉంటారు సీఎం రేవంత్ రెడ్డి. జపాన్ లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారితన అభివృద్ధితో పాటు తెలంగాణకు పెట్టుబడులను తీసుకొచ్చే లక్ష్యంతో ఆయన ఈ పర్యటనకు వెళ్తున్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతోపాటు స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా వారిని కోరే ఛాన్స్ ఉంది. ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులపై జపాన్ కంపెనీలకు వివరించి రాష్ట్రంలో

### హైదరాబాద్‌లో మినీ

# ఫుడ్ ల్యాబ్స్

- ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆహార నాణ్యత ప్రయోగశాలలు
- గ్రేటర్ పరిధిలో ప్రతీ జోన్‌కు ఒకటి
- ప్రజలే ఆహార నమూనాలను తీసుకెళ్లి పరీక్షలు చేయించేలా ఏర్పాట్లు
- జీహెచ్ఎంసీ అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సమీక్ష



**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
ఆహార భద్రత, నాణ్యత అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే కాక, ప్రజలకు మరింత చేరు వ చెయ్యడమే లక్ష్యంగా మినీ ఫుడ్ ల్యాబ్‌లను అందు బాటులోకి తీసుకురానుంది. హొటళ్లు, రెసా ట్రెంట్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు సహా రాష్ట్రంలో జరిగే ఆహార వ్యాపారంలో 60 శాతానికిపైగా హైదరాబాద్‌లోనే జరుగుతుంది. దీంతో ఈ మినీ ఫుడ్ ల్యాబ్‌లను తొలుత రాష్ట్ర రాజధాని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో ఒక్కో మినీ ఫుడ్ ల్యాబ్ ఏర్పాటు కానుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ఈ మినీ ఫుడ్ ల్యాబ్‌లు సామాన్యులకూ అందుబాటులో ఉండనున్నాయి. ఏదైనా ఆహారంపై అనుమా నం ఉంటే వాటి నమూనాలను ప్రజలు స్వయంగా మినీ ఫుడ్ ల్యాబ్‌లకు తీసుకెళ్లి పరీక్షలు చేయించుకోవచ్చు. ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తెలుసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇన్నాళ్లూ ఆహార పదార్థాల నాణ్యతను ఎక్కడ పరీక్షిస్తారు ? వారిని సంప్రదించాలి ? సంబంధిత అధికా రులు ఎవరు? తదితర

### సౌగత్-ఏ-మోదీ' పేరుతో ముస్లింలకు

# బీజేపీ ఈద్ కిట్లు

**న్యూఢిల్లీ, మార్చి 25 (అక్షరం న్యూస్)**
రంజాన్ మాసం సందర్భంగా భారతీయ జనతా పార్టీ వినూత్న కార్యక్రమం చేపట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు చేరువయ్యేందుకు "సౌగత్-ఏ-మోదీ" అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద 32 లక్షల మంది పేద ముస్లింలకు రంజాన్ ప్రత్యేక కిట్లు అందజేయనుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సౌత్ఈస్ట్ ఢిల్లీలోని నిజాముద్దీన్ నుంచి మంగళవారంనాడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
ఈ ప్రత్యేక కిట్‌లో ముస్లిం మహిళలు, పురుషులకు దుస్తులతో పాటు, సేమియా,






### సంక్షేమ పథకాలకు

# రేషన్‌కార్డు అడ్డంకి

**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
సంక్షేమ పథకాలన్నింటికి ప్రభుత్వం రేషన్‌కార్డును తప్పనిసరి చేసింది. నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డును లింక్ చేసింది. రేషన్‌కార్డు లేని నిరుద్యోగులు పథకానికి దూరమవుతున్నారు. దాదాపు ఐదేళ్ళ క్రితం కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా అప్పటి నుంచి రేషన్ కార్డు కోసం అర్హులైన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నార. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డుతో లింకు పెడతుండడంతో కార్డులు లేని వారికి శరాఘాతంగా మారింది. తాజాగా రాజీవ్ యువ వికాసం పథకానికి కూడా రేషన్ కార్డుతో లింకు పెట్టింది. దీంతో రేషన్ కార్డులు లేని నిరుద్యోగులు ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తున్నది. రేషన్ కార్డులు ఇప్పుడు ఇస్తాం.. అప్పుడు ఇస్తాం.. అంటూ ఊరిస్తున్న ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్నా కార్డులు జారీ చేయకపోవడంతో అనేక మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు.

### ఎస్ఎల్‌బీసీ సొరంగంలో

# మరో మృతదేహం

- మృతుడు జయప్రకాశ్ అసోసియేట్స్ ఇంజనీర్ మనోజ్ కుమార్‌గా గుర్తింపు
- స్వస్థలం యూపీలోని బాంగర్‌నవూ
- రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత



# లగ్గం వేడుకల్లో ఆంక్షలు

### డీజేలు, ప్రీవెడ్డింగ్ షూట్స్ నిషేధం

**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
వివాహ వేడుకలు రోజురోజుకు శ్రుతిమించుతూ సంస్కృతి, ఆచారాలు కనుమరుగవుతున్ననేపథ్యంలో లంబడా గిరిజన పెద్దలు నిషేధాజ్ఞలు విధిస్తూ తీర్మానాలు చేయడం ఆదిలాబాద్ జిల్లాలో



### విద్య వ్యవస్థలో మార్పులు

# తీసుకొస్తాం

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా





### వర్షాకాలం సమస్యలపై హైడ్రా,

# జీహెచ్ఎంసీ దృష్టి

- అధికారులతో కమిషనర్ల సమీక్ష
- సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

# సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు అడ్డంకి

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా

రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 50 శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి యూనిట్‌ను బట్టి 40 నుంచి 80 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు రాకపోయినా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5వ తేదీ వరకు గడువు విధించారు. ఏ జిల్లాకు ఎన్ని యూనిట్లు ఇవ్వాలనే టార్గెట్లు కూడా ప్రకటించ లేదు. గతంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి డేటాను వెబ్‌సైట్ నుంచి తొలగించకపోవడంతో కొత్తగా దరఖాస్తులు ఎంట్రీ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకానికి కూడా రేషన్ కార్డుతో ముడి పెట్టడంతో కార్డులు లేని వాళు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కార్డు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే స్వీకరించడం లేదని పలువురు నిరుద్యోగులు తెలిపారు.

ఫ అన్ని పథకాలకు రేషన్ కార్డుతో లింకు..

ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో ముడి పెట్టడం కార్డుల లేని వారికి శాపంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో

చివరగా 2021లో కొత్త రేషన్ కార్డులను జారీ చేశారు. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను జారీ చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం చేపట్టిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, పట్టణ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం రేషన్‌కార్డులు లేని వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కార్డులను జారీ చేయలేదు. ఈ ఏడాది జనవరి 26వ తేదీన పైలట్ ప్రాజెక్టులో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కార్డులను జారీ చేసింది. గ్రామ, పట్టణ సభల్లో కొత్తగా మరిన్ని దరఖాస్తులు స్వీకరించారు. మీసేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు తీసుకుంటున్నారు. కానీ కొత్త కార్డులను జారీ చేయడంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ఇప్పుడు, అప్పుడు మంత్రులు ఊదర గొడుతున్నారే గానీ కార్డులు మాత్రం ఇవ్వక పోవడంతో ఆయా పథకాలకు అర్హులైన వాళ్లు సంక్షేమ ఫలాలను అందుకోలేక పోతున్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకు సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం ఇలా ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందలేక పోతున్నారు. తాజాగా రాజీవ్ యువ వికాసం పథకానికి కూడా రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని నిబంధన విధించడంతో కార్డులు లేని వాళ్లు ఆందోళన చెందుతున్నారు. రేషన్ కార్డుల కోసం జిల్లాలో సుమారు 20 వేల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సత్వరమే రేషన్ కార్డులను జారీ చేసి రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకునే గడువును మరో 15 రోజులు పొడిగించాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లో మినీ ఫుడ్ ల్యాబ్స్

విషయాలపై ప్రజలకు అవగాహన లేదు. ఇప్పుడు మినీ ఫుడ్ ల్యాబ్స్ అందుబాటులోకి వస్తే ఫుడ్‌సేఫ్టీ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కానుంది. జీహెచ్‌ఎంసీ సహకారంతో మినీ ఫుడ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా, ఫుడ్ సేఫ్టీ కమిషర్ కర్ణన్

ఆ శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మినీ ల్యాబ్‌ల ఏర్పాటుకు జీహెచ్‌ఎంసీ సహకారంతో స్థలాలు ఎంపిక చేయాలని ప్రతిపాదించారు.

కాగా, ఏడాదిన్నరగా హైదరాబాద్, పరిసరాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు, డెయిరీలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు(ఎఫ్ఎస్ఓ) విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆహార భద్రతపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. ఫుడ్ బిజినెస్ చేసే వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రే షన్ లైసెన్సులు జారీ చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారు. కాగా, జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రస్తుతం 23 మంది ఎఫ్ఎస్ఓలే ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 80 ఎఫ్ఎస్ఓ పోస్టులుండగా అందులో 20కిపైగా ఖాళీగా ఉన్నాయి. కేరళలో 160 ఎఫ్ఎస్ఓ పోస్టులతో పోలిస్తే తెలంగాణలో సగం మంది ఎఫ్ఎస్ఓలు కూడా లేరు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఎఫ్ఎస్ఓ పోస్టుల సంఖ్యను భారీగా పెంచాలని సర్కారు నిర్ణయించింది. ఇక, ప్రస్తుతం నాచారంలో ఏకైక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఉంది. గ్రేటర్ పరి?ధిలో అధికారులు సేకరించిన ఫుడ్ శాంపిళ్లు అన్నీ కూడా అక్కడికే పంపుతున్నారు. నెలకు 600-700 నమూనాలను అక్కడ పరీక్షిస్తున్నారు.

# లగ్గం వేడుకల్లో ఆంక్షలు

ర్చనీయా%శీ%శంగా మారింది. సంపన్న, పేద వర్గాల మధ్య పెళ్లి వేడుకలు, కానుకలు కుటుంబాల మధ్య చిచ్చు రేపు తుండడంపై లంబాడా గిరిజన సంఘాల నేతలు సమావేశమై పలు ఆంక్షలతో కూడిన తీర్మానాలు చేశారు.

గతంలో సంప్రదాయబద్ధంగా ఎలాంటి ఖర్చులు లేకుండా సాదాసీదాగా పెళ్లిళ్లు జరిగేవి. ఇప్పుడు మాత్రం పెళ్లికి ముందే అసభ్యకరమైన ప్రీ వెడ్డింగ్ షూట్ లు, హల్దీ ఫంక్షన్లు, డీజే సౌండ్స్ తో పేరంటాలు సాధారణ తంతుగా మారాయి. వీటివల్ల లక్షల్లో ఖర్చు పెరగడమే గాక పేద, ధనిక కుటుంబాల మధ్య అసమానతలు రేకెత్తిస్తున్నాయి. లక్షల్లో కానుకలు, 20 తులాల పైనే బంగారం డిమాండ్ చేయడంతో పెళ్లి జరిగిన కొన్ని రోజులకే పచ్చని కాపురాలు కూలిపోతున్నాయి. సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతుండడం వల్ల కఠిన పరిమితులతో నిషేధాలు విధించామని లంబాడ హక్కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భరత్ చౌహాన్ తెలిపారు. బంజారాల పెళ్లి వేడుకల ఆడంబరాలపై విధించిన నిషేధ పరిమితులు అమల్లోకి వస్తున్నాయని ఆయన వివరించారు.

నో డీజే%

%పెళ్లి వేడుకకు ముందు హల్దీ ఫంక్షన్ కు లక్షల్లో డబ్బులు వృథా చేస్తుండడంతో ఎక్కడ హల్దీ ఫంక్షన్ జరిగినా సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, డీజే సౌండ్ తో డ్యాన్సులు చేయడం నిషేధించామని భరత్ చౌహాన్ తెలిపారు. తమ కుల సంఘం ఆధ్వర్యంలో చేసిన తీర్మానాలను వివరించారు. ముఖ్యంగా పెళ్లికి ముందు కట్న కానుకలు ఎక్కువగా డిమాండ్ చేయవద్దని, వధువుకు సరిపడా మూడు తులాల బంగారం, అబ్బాయి చేతి ఉంగరానికి పది గ్రాముల గోల్డ్ మాత్రమే మాట్లాడుకోవాలని, ఇంతకుమించి అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేశారు.

కులపెద్దల సమక్షంలోనే నిశ్చితార్థం

కుల పెద్దల సమక్షంలోనే నిశ్చితార్థం నిర్వహించాలని సంఘం తీర్మానించింది. తీర్మానాలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు కూడా విధిస్తామని భరత్ చౌహాన్ స్పష్టం చేశారు. సంప్రదాయాలు పాటించేలా తాము పలు షరతులతో పెళ్లిళ్లు జరిపేలా చూస్తున్నామని, ఇందుకు గ్రామాల్లో సైతం సానుకూల స్పందన లభిస్తుందని బంజారా సంఘం నాయకులు తెలిపారు. వచ్చే నెలలో జరిగే బంజారాల సంఘం కీలక సమావేశంలో పలు అంశాలు చర్చిస్తామన్నారు.

# విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం

**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో ఇవాళ(మంగళవారం) చర్చ జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం ఇచ్చారు. గత ఏడెనిమిదేళ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని..ఇది మంచి పరిణామం కాదని చెప్పారు. 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని అన్నారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకొంటున్నారని చెప్పారు. స్కూళ్లు మంజూరు చేయడం మంచిదే.. కానీ వసతులు కూడా కల్పించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతూ పాఠశాలలకు పంపించే పరిస్థితి ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గర ఉన్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. అన్ని స్కూళ్లలో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించామని అన్నారు. విశాల తరగతి గదులు, ల్యాబులు, తాగునీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ టీచర్లంతా మెరిటోరియస్.. వారు

తాము పనిచేసే విద్యా సంస్థలను ఓన్ చేసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.

ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 11 వేలకు పైగా టీచర్లను భర్తీ చేశామని ఉద్ఘాటించారు. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తుచేశారు. కొత్త కోర్సులను పరిచయం చేశామని తెలిపారు. పిల్లల పాఠశాలల పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీలు ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. యూనివర్సిటీల్లో డిటెన్షన్, డ్రాపౌవుట్స్, మల్టీపుల్ ఎంట్రీస్, మల్టీపుల్ ఎగ్జిట్స్, కామన్ సిలబస్, అంశాలపై చర్చించేందుకు ఇదివరకే కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక వచ్చాక అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఫీజు రెగ్యులేటరీ కమిటీని నియమిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి..**

**జిల్లా గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)

పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు.లి ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు.

గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్ లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు.

జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్, లైబ్రరీయన్ లు కె. రవిబాబు, బి. బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## సౌగత్-ఏ-మోదీ’ పేరుతో ముస్లింలకు

# బీజేపీ ఈద్ కిట్లు

డ్రైఫ్రూట్స్, ఖర్జూరం, చక్కెర వంటి ఫుడ్ ఐటెమ్స్ ఉన్నాయి. ఒక్కో కిట్ ధర రూ.500 నుంచి 600 వరకూ ఉంటుంది. బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ‘సౌగత్-ఏ-మోదీ’ ముస్లింల సంక్షేమానికి చేపట్టమని విశిష్ట కార్యక్రమమని, పేద ముస్లిం కుటుంబాలకు ఈద్‌ను ఆనందంగా జరుపుకునేందుకు వీలుకల్పిస్తుందని చెప్పారు. ఈద్‌కు మాత్రమే కాకుండా గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వంటి పండుగల్లోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 140 కోట్ల మంది భారతీయులకు తాను సంరక్షకుడనని ప్రధాని మోదీ ప్రతిసారి చెబుతుంటారని, అందుకు అనుగుణంగానే ఆయన అన్ని పండుగల్లోనూ పాల్గొంటూ ఉంటారని చెప్పారు. క్రిస్టమస్, ఈస్టర్ వంటి పండుగల్లో పాల్గొనడం, అజ్మీర్‌లోని నిజాముద్దీన్ దర్గాకు ఛాదర్ పంపుతుంటారని అన్నారు. ఈద్ పండుగ కానుకగా దేశవ్యాప్తంగా 32 లక్షల మంది నిరుపేద ముస్లింలకు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నామన్నారు. 32,000 మసీదుల్లో 32,000 బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కిట్లు అందజేస్తారని చెప్పారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ముస్లిం సమాజంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, ఆ వర్గాలతో సంబంధాలను మరింత బలపరుచుకోవాలని బీజేపీ ఆలోచనగా ఉంది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 125 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్-ఆర్జేడీ-ఇతర పార్టీలతో కూడిన మహాఘట్ బంధన్ 110 సీట్లు గెలుచుకుంది.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో

# మరో మృతదేహం

**నాగర్‌కర్నూల్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగంలో మరో మృతదేహం లభ్యమైంది. మృతుడిని జయప్రకాశ్ అసోసియేట్స్‌కు చెందిన ఇంజనీర్ మనోజ్ కుమార్ (51)గా గుర్తించారు. అతని స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లా బాంగర్‌మవూ గ్రామం. అ తనికి భార్య స్వర్ణలత, కుమారుడు ఆదర్శ్, కుమార్తె శైలజ ఉన్నారు. గతనెల 22న సొరంగంలో కొంత భాగం కుప్పకూలి 8 మంది కార్మికులు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వాజాడ కనుగొనేందుకు ఆర్మీ, ఎన్‌డీఆర్‌ఎఫ, సింగరేణి కార్మికులతో సహా 18 ఏజెన్సీలకు చెందిన సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. కొద్దిరోజుల కిందట ఒకరి మృతదేహం లభ్యమైంది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మరొకరి మృతదేహాన్ని కనుగొన్నారు. కన్వేయర్ బెల్టుకు 40-50 మీటర్ల దూరంలో లోకోట్రైన్ శిథిలాల కింద మృతదేహం కాలు కనిపించింది. ఎక్స్‌కవేటర్‌తో ఏమాత్రం కదిపినా మృతదేహం ఆనవాళ్లు లేకుండాపోయే ప్రమాదం ఉండడంతో మా న్యువల్‌గా మట్టిని తొలగించారు. ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చేసరికి ఉదయం 10 గంటలు అయింది. ఒంటి పై ఉన్న దుస్తులు, కొన్ని వైద్య పరీక్షల తర్వాత మృతుడిని మనోజ్ కుమార్‌గా గుర్తించారు.

మధ్యా హ్నం 12.40 గంటల స మయంలో అతని మృతదేహాన్ని ఎస్‌ఎల్‌బీసీ ఇన్‌లెట్ నుంచి బయటకు తీసుకొచ్చి నాగర్‌కర్నూల్ వైద్యకళాశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. రాష్ట్ర తరఫున రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి చెక్కు రూపంలో వారికి అందజేశారు. మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో స్వస్థలానికి పంపించారు.

# వచ్చే నెల మూడో తేదిన మంత్రి వర్గ విస్తరణ ?

**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా . నలుగురు కొత్త మంత్రులకు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించనున్నారు.. ఇక ఈ కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం .. ఇది ఇలా ఉంటే ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని అంటున్నారు..

రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి%శొ% బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఒక వేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.. అప్పుడు ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చు.. భవిష్యత్ లో మరో ఇద్దరితో మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా.. జపాన్ పర్యటన

పెట్టుబడులకు ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కూడా జపాన్ వెళ్లనున్నారు. గతంలో ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈసారి పర్యటనలో జపాన్ సంస్థల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి పెరగడంతోపాటు రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.
ఏప్రిల్ 15 నుంచి 23 వరకు జపాన్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఏప్రిల్ 15 లోపు డీ లిమిటేషన్‌పై హైదరాబాద్‌లో రెండో మీటింగ్ నిర్వహించే యోచనలో ఉన్నారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే ఆయన ఢిల్లీ బయల్దేరి అక్కడి నుంచి జపాన్ పర్యటనకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపారు.

## వర్షాకాలం సమస్యలపై హైడ్రా,

# జీహెచ్‌ఎంసీ దృష్టి

**హైదరాబాద్, మార్చి 25 (అక్షరం న్యూస్)**
వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా %-% జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కె. ఇలంబర్తి మంగళవారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు.. హైడ్రా, జీహెచ్ ఎంసీ విభాగాలతో కలసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడడానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ ఎంసీ అధికారులతో కమిటీలు ప్రాంతాలవారీ వేయాలన్నారు. ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై.. సమన్వయంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని మనం తెలుసుకోవడమే కాకుండా.. ఆయా ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సినవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి.. వారిని అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్య సముదాయాల యజమానులు పాటిస్తున్నారా.. అనేది తరచూ తనఖీలు చేయాల్సినవసరాన్ని గుర్తుచేశారు. నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు.. అక్కడ పరిస్థితి ఎలా ఉంది.. వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం.. కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి.. వరద నీరు దగ్గర్లో చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే.. పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ జవాబుదారి వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలను నివారించగలమన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి కృషి జరుగుతోంది.

**సంఘాలకతీతంగా అర్హులైనవారందరికి న్యాయం చేస్తాం.**

**సాంకేతిక సమస్యను అధిగమించేందుకు ప్రతినిధిబృందంగా రాష్ట్ర పెద్దలను కలుద్దాం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 25/అక్షరం న్యూస్ - :**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించండం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలను కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి



మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సి లో యువతకు ప్రాధాన్యం.

## - వైస్ ప్రెసిడెంట్ రజాక్.





**భద్రాద్రి కొత్తగూడెం / సత్తుపల్లి / మార్చ్ 25/ అక్షరం న్యూస్ -**

సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల , కార్మికుల పెర్క్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సింగరేణి సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం , నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్ , ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి , మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్ , నాగేందర్రావు మరియు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయమంటే అరెస్టులు, లాటి చార్జీలు చేస్తారా..?

## కార్మిక పోరాటాలపై ప్రభుత్వ ధమన కాండను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం.






**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్షరం న్యూస్ -**

ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయమని పోరాటాలు చేస్తున్న వివిగరంగాల కార్మికులపై లాఠీచార్జీలు, అక్రమఅరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని సిఐటియు రాష్ట్ర నాయకులు మంద నరసింహారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు ప్రశ్నించారు. కార్మిక పోరాటాలపై ప్రభుత్వ ధమనకాండను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన 18 వేల రూపాయలు వేతనం హామీని అమలు చేయాలని హైదరాబాదులో ధర్నాకు వెళ్లిన ఆశ వర్కర్లపై లాఠీచార్జి చేసి వేలాది మందిని అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. నిన్న ఆశ వర్కర్లని అరెస్టు చేసిన విధంగానే ఈరోజు ఐకెపి వివో లను అరెస్టు చేసి హైదరాబాదు నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ ల లో నిర్బంధించడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తాం ,కార్మిక సమస్యల పరిష్కారం చేస్తాం అని వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను విస్మరించి అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్యగా సిఐటియు నేతలు విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని పేర్కొన్నారు. ఓట్లు కోసం మేనిఫెస్టోను ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలోని వాగ్దానాలను విస్మరించడం ప్రజలను కార్మికులను వంచనకు గురి చేయడమే అవుతుందని సిఐటియు విమర్శించింది. ఆశా వర్కర్లకు ,ఐకెపి వివో ఏ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు 18 వేల రూపాయలు వేతనంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, చట్టబద్ధమైన సౌకర్యాల అమలుపై ఎన్నికల ముందు జరిగిన ఆందోళన పోరాటాలను బలపరిచిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవే డిమాండ్లను ఈరోజు తిరస్కరించడం హాస్యాస్పదంగా ఉందని సిఐటియు పేర్కొన్నది. ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య అన్న చందంగా అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను గంగ లో కలిపేస్తున్నారని సిఐటియు పేర్కొన్నది .ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో నిర్దిష్టమైన ప్రకటన చేయాలని లేదంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .కార్మిక పోరాటాలపై ఎంత నిర్బంధం ప్రయోగిస్తే అంతకంటే రెట్టింపు శక్తితో పోరాటాలు ఉధృతం అవుతాయని ,కార్మికులు సంఘటితమవుతారని ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలని సిఐటియు నాయకులు హెచ్చరించారు. నిరసన తెలిపే హక్కు పై దాడి చేయడం ప్రశ్నించే గొంతులను నొక్కేయటం వంటి నియంతృత్వ చర్యలకు ప్రభుత్వం స్వస్తిఫలకాలని కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మ, సిఐటియు నాయకులు వీర్ల రమేష్, కాట్రాల తిరుపతిరావు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు జయమ్మ, మనీలా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి...

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**

ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలోపోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు నిభంధనలకు విరుద్ధంగా నిర్వహించే అక్రమ రవాణాలను పూర్తిగా కట్టడి చేయాలని అన్నారు. పభుత్వ అభివృద్ధి పథకాలలో భాగంగా నిర్వహించే రోడ్డు విస్తరణ పనులు తదితర కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు,శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులతో సమన్వయ సహకారం అందించాలని అన్నారు. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకోలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కీలకమైన కేసుల్లో..కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల



పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి.

నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ఎన్టిపిసి మసీదులో ఇఫ్తార్ విందు పాల్గొన్న ఎన్టిపిసిఈడి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ఎన్టీపీసీ టౌన్షిప్ లోని మజీద్ లో యునైటెడ్ ఫెస్టివల్ కమిటీ ఎన్టీపీసీ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జనరల్ మేనేజర్లు సింగరాయ రంజిత్ ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ సెంట్రల్ ఎంబీసీ మెంబర్ బాబర్ సలీంపాషా హాజరయ్యారు ఎన్ టి పి సి మాస్క్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మహబూబ్ అలీ అధ్యక్షతన జరిగిన ఇఫ్తార్ విందులో దస్తగిరి, షఫీక్ అలీ, అమీర్ ఇంప్రోస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈడి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 25/అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను బిఆర్ఎస్ పార్టీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అంజలి గార్డెన్ వీధులలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టారు. ప్రధానంగా లాంకో హిల్స్ సమీపంలో ఉన్న 132 కె.వి సబ్ స్టేషన్ ప్రక్కన వస్తున్న టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం వారు సరియైన సాంకేతిక పద్ధతులు అవలంబించకుండా డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన కారణంగా ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డు కుంగిపోవడం జరిగింది. ఈ విషయం గూర్చి పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చి నప్పటికీ తూతూ మంత్రగా రోడ్డుపై ప్యాచ్ వర్క్ చేసి మ మః అనిపించుకొన్న కారణంగా మొత్తం రోడ్డంతా గుంతల మయంగా ఉందని, హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు ఒక నిర్ణీత సమయం లేకుండా ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, పుప్పాలగూడ మెయిన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్స్ మీదగా లాంకో హిల్స్ తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాల సంఖ్య గణనీయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా హనుమాన్ గుడి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకుంటోందని, ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడం కొరకు స్కూల్ మరియు ఆఫీస్ పని వేళల్లో వన్వే ట్రాఫిక్ నిర్వహించడం, స్పీడ్ బ్రేకర్లు వేయడం, భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడం లాంటి చర్యల వల్ల కొంతమేర స్థానికులకు ఉపశమనం కలుగుతుందన్నారు. వారాంతపు సంత పుప్పాలగూడ మెయిన్ రోడ్ లో ఉన్న ఇండ్ల గేట్లు ముందు ఉన్న స్థలంలో తమ వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్న కారణంగా స్థానికులకు ఇళ్లలోంచి బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఇళు గల వారు చెత్తను పోగుచేసి వీది చివర వేయడం, ఆ చెత్త వెంట వెంటనే తీయకుండా వారంకు ఒకసారి తీయడం వలన దుర్గంధంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని, వీధి దీపాలు సరిగా వెలుగడం లేదని స్థానికులు చెబుతున్నారని, ఏ రకమైన నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వకుండా ప్రస్తుతం మార్కెట్ ధరలానుసారం ఇంటి పన్ను విపరీతంగా పెంచిన కారణంగా స్థానికులు మున్సిపాలిటీ చర్యలను విమర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, కందాడ ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 25/అక్షరం న్యూస్ :**

ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 4 లో గల కమ్యూనిటీ హాల్లో ఫాజిల్, ఆమీర్, ముజాహిద్ ల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్తీక్ రెడ్డి స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మతసామరస్యానికి చిహ్నంల ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, బి.ఆర్.ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందే లక్ష్మణ్ రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, ఉపేందర్నాథ్ రెడ్డి, రామసుబ్బా రెడ్డి, బుద్దోలు బాబు, మాల్యాద్రి నాయుడు, దిలీప్, కిరణ్ యాలాల, జై, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్ చారి, తిరుపతి, యాలాల బెన్నీ, హరి, రేఖ, తిరుపతి, చందు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి : శ్రీనివాస్ రెడ్డి

**నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరితే ఆ అభివృద్ధి ఎక్కడ వుందో చూపిస్తారా అని ప్రశ్నించారు.?**

**నియోజవర్గం అభివృద్ధి పేరుతో అధికార కాంగ్రెస్ లో చేరి మీ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.?**

**నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తెచ్చి చూపండి. తోకల శ్రీనివాస్ రెడ్డి**

**ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 25/అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఏ పార్టీ లో ఉన్నారో చెప్పాలి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏం మాట్లాడారో తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. మంగళవారం కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేవలం తన వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకే పార్టీ మారారని మండిపడ్డారు ప్రస్తుతం ఆయన ఏ పార్టీలో ఉన్నారో తెలియజేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారారా లేక సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారారా అని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం అభివృద్ధి గురించి ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే అనుచరులే తాము ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. మేము ఏ పార్టీలో ఉన్నామో తెలియని పరిస్థితిలో ఉన్నామని ఎమ్మెల్యే అనుచరులు చెప్పుకుంటున్నారన్నారు. నీతో ఉన్న అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి క్యాంప్ కార్యాలయానికి ఫ్లెక్సీలలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేశారన్నారు. మైలార్ దేవ్ డివిజన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించగా ఆ సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డుమ్మా కొట్టారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ పిలవడం లేదా, లేక ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో లేరా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినప్పుడు అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్న అన్నారు. కానీ అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న వేల కోట్ల భూములను అమ్మించారని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్, జోగి రవి , మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , మన్మోహన్ రెడ్డి , బబ్లు శ్రీకాంత్ రెడ్డి , పాండు , రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 25/అక్షరం న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిధి నాగలక్ష్మి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నాలుగు తరగతి గదులను, మూత్రశాలలను ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ఆర్థిక సహాయంతో రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ నిర్మించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ సంగీత, మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత, విద్యాధికారి శంకర్ రాథోడ్లు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. పాఠశాలకు అదనపు తరగతి గదిలను నిర్మించడం టాయిలెట్లను ఏర్పాటు చేయించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని ఉద్దేశంతో ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ రౌండ్ టేబుల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ముందుకు వచ్చి నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నాగలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిదులు గౌరవ్, నాగలక్ష్మి, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మక్సుద్ అహ్మద్, చైతన్య, హర్షిత్, లోకేష్, సీతారాం, రాజేంద్రనగర్ మండల టీఆర్టి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ పాఠశాల ఉపాధ్యాయులు విజయ బేగం, సాయి ప్రసాదరావు, రోజారాని, సుజాత, జ్యోతి, జకీరబేగం, హేమలత, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఎమ్మెల్యే సందర్శించి భరోసా కల్పించాలి

### –బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 25 (అక్షరం న్యూస్)**

చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి
దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు.అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదనిదీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారనిఅందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు.
వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలని
అంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.
ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.
కార్యక్రమంలో
మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## సికిల్ సెల్ అనీమియా వ్యాధి పై జిల్లా స్థాయి టి.ఓ.టి.లకు అవగాహన.. శిక్షణ కార్యక్రమం

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**

జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వారి గైడెన్స్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రధాన ఆసుపత్రి, పి.హెచ్.సి, యూ.పి.హెచ్.సి.లలో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాబ్ టెక్నీషియన్లు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ టీచర్లకు ఒకరోజు 'సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన మరియు
శిక్షణ కార్యక్రమం' ను సికిల్ సెల్ నోడల్ ఆఫీసర్, కీటకజనీత వ్యాధుల నియంత్రణాధికారి డా. వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి.కళావతి బాయి గారు ముఖ్య అతిథిగా పాల్గొని సికిల్ సెల్ వ్యాధి నివారణకు కీలకమైన సందేశాన్ని ఇచ్చారు. సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా వచ్చే జన్యుపరమైన రక్త రుగ్మత, ఇది అసాధారణ ఎర్ర రక్త కణాలు మరియు రక్తహీనతకు దారితీసే జన్యుపరమైన మార్పుల (ఉత్పరివర్తనలు) వల్ల వస్తుంది. సికిల్ సెల్ అనీమియాలో ఎర్రరక్త కణాలు అసాధారణమైన 'సి–ఆకారపు లేదా సికిల్–ఆకారం లోకి జన్యు పరివర్తన (మార్పు) చెందుతాయి'.
జిల్లాలో మనం సికిల్ సెల్ పేషంట్లను, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రపు మెడికల్ ఆఫీసర్లు ఎ.ఎన్.ఏం.లు , ల్యాబ్ టెక్నీషియన్ల ద్వారా ఇప్పటివరకు 87,448 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించగా వ్యాధి తీవ్రత వున్నవారు 5 గురు, క్యారియర్లు 274 మందిని గుర్తించి, సికిల్ సెల్ పోర్టల్ లో వివరాలు నమోదుచేసి, చికిత్సలు అందిస్తున్నామని, వారికి వికలాంగత ధ్రువీకరణ పత్రం ( యూనిక్ డిజాబిలిటీ ఐడెంటీ కార్డ్ ) ఇస్తున్నామని, దానిద్వారా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులైన విద్యార్థినీ విద్యార్థులకు చదువులలో, ఉద్యోగాలలో కాస్తా అవకాశాలు కల్పించినవారము అవుతామని, వారికి మంచి కౌన్సిలింగ్ ఇచ్చి, ధైర్యం చెప్పి, మంచి చికత్స అందిస్తే మన సేవలకు గొప్ప తృప్తి ఉంటుందని డాక్టర్లను కోరారు.

స్టేట్ నుండి శిక్షణ ఇవ్వడానికి డాక్టర్ల టీమ్ వచ్చారని, వారు చెప్పే విషయాలు మనకు మన సర్వీస్ లో చాలా ఉపయోగంగా ఉంటుందని జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి. కళావతి బాయి తెలిపారు. అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా.చందు నాయక్, డా.రామరావు సికిల్ సెల్ గురించి తెలిపారు. స్టేట్ సికిల్ సెల్ ట్రైనర్లు డా.మధువరన్, డా.గణేష్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిమ్స్ హాస్పటల్, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, లాబోరేటరి పరీక్షలు, చికత్సల గురించి క్షుణ్ణంగా వివరించారు. మాస్ మీడియా అధికారి ఎస్.సుబ్రహ్మణ్యం, డిప్యూటి మీడియా అధికారి సాంబశివరెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్లు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



## వార్డు బాలల సంరక్షక కమిటీలు ఏర్పాటు



**చొప్పదండి/ కరీంనగర్, మార్చి 25 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలో వార్డు వారిగా బాలల సంరక్షక కమిటీలు ఏర్పాటు చేసినారు. తమ తమ వార్డు పరిధిలోని పిల్లలు ఎవరూ కూడా వేధింపులకి గురి కాకుండా, హింసలకు, ఆకృత్యాలకు లోను కాకుండా రక్షించటమే ఈయొక్క బాలల సంరక్షక కమిటీల ముఖ్య భాధ్యత.ఈయొక్క కార్యక్రమంలో ఐశీడీఎస్ సూపర్ వైజర్ శశి కిరణ్మయి, ఐసీపీసీ అధికారి కవిత, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు,యువజన సంఘం నేతలు, ఆర్పీలు, విలేజ్ పోలీసులు, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ టీచర్స్, మత పెద్దలు పాల్గొన్నారు.

## 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం.....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**60 డివిజన్ లలో పన్నుల రీ–అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు..**
**60 డివిజన్లను ఐదు జోన్లుగా విభజించి పాలన సాగించేందుకు ప్రణాళికలు రూపకల్పన..**
**ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి..**
**ఖమ్మం నగరం కార్పోరేషన్ బడ్జెట్ ఆమోదం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)

2025–26 ఆర్థిక సంవత్సరానికి 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.

ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025–2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ, ఖర్చు వివరాలు, 2024–2025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

2025–2026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు, సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ లో అంచనా వేయడం జరిగిందని అన్నారు.

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపు, 10% గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు, సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు.

ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు, ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నులు రీ– అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు.

ఎల్.ఆర్.ఎస్. ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని, వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. టౌన్ ప్లానింగ్, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం, గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు.

కార్పొరేషన్ లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు.
పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అర్బన్ కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్, ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు.

భూ గర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా లిఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఖమ్మం పట్టణ రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. వీధి దీపాలకు అంచనా మించి ఖర్చు కావడం జరిగిందని, దీనికి గల కారణాలు రివ్యూ చేసుకోవాలని అన్నారు. నగరంలో విపరీతమైన దోమలు ఉన్నాయని, దోమల నియంత్రణకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా అందించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వృక్షాలు నరకడం..
## ప్రకృతిని విషతుల్యం చేసిన అధికారులపై చర్యలేవి...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/ 25 (అక్షరంన్యూస్)**






సామాన్యుడు చెట్లు నరికితే 10000 ఫైన్ వేస్తున్నారు, అదే అధికారులు ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ గ్రామంలో చెట్లను నరికిస్తే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది, ఓవైపు పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయ లు ఖర్చు చేస్తుంది, నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పంపిణీ చేస్తూ మొక్కలు నాటుతూ, ఆక్సిజన్ శాతం పెంచడానికి కృషి చేస్తున్న అధికారుల చెట్లను నరకడం, నన్నేం చేస్తారు లే అంటూ ప్రగల్ బాలు పలకటం, ఉన్నతాధికారులు చోద్యం చూసినట్లు చూడటం ప్రజలు ఏం అర్థం చేసుకోవాలి,వృక్షాలు నరికిన వారిపై తగిన చర్య తీసుకుని వారితోనే మొక్కలు నాటించాలని మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ కూలీగా మారిన వేళ...

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 25: .**



పలుగు.. పార చేత పట్టి ఉపాధీ కూలీలతో మమేకమవుతూ.. కొద్ది సేపు ఉపాధీ పనులలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్న సంఘటన రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరిలో మంగళవారం చోటు చేసుకుంది,గోవర్ధనగిరి గ్రామంలో జరుగుతన్న ఉపాధీ పనులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించే కార్యక్రమంలో భాగంగా గడ్డ పార చేతబట్టి ఉపాదీ పనులలో పాల్గొని, ఉపాధి కూలీలు డీ హైడ్రేషన్కు గురి కాకుండా ఉండేందుకుఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించి ఆత్మీయతను చాటుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీల కుటుంబాల వివరాలు, పనులు చేస్తున్న వద్ద కల్పిను. న్న సౌకర్యాలు, రోజుకు ఎంత మేర కొలతతో పని చేస్తున్నారు. కూలీ డబ్బులు వస్తున్నయా.. తదితర వివరాలను కూలీలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, వ స్టర్ రోల్సు పర్యవేక్షించి రిజిస్టర్లను పరిశీలించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, ఎంపీడీవో శ్రీనివాసులు, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా జరిగిన పూజల్లో పాల్గొన్న..
### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**



పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వ రస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. గుట్ట క్రింద ఉన్న దేవాలయంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. దేవస్థానం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీనివాసగిరి (గుట్ట) దేవాలయం తెలంగాణా తిరుమలగా కీర్తించబడే విధంగా పేరొందన్నారు. ప్రతి సంవత్సరం వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించే భక్తులు విపరీతంగా పెరుగుతున్నారన్నారు. వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కలిగిస్తున్న నిర్వాహకులకు కొత్వాల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ప్రముఖ కాంట్రాక్టర్ కొత్తా (మెక్) వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణ, యర్రంశెట్టి మధు సుదనరావు, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, పైడిపల్లి మహేష్, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, పులి సత్యనారాయణ, అజిత్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై చేతులెత్తేసిన ప్రకటన మోసపూరిత చర్య
## వ్యవసాయ మంత్రి తుమ్మల రాజినామా చేసి గౌరవం నిలబెట్టుకోవాలి ...
## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 25 (అక్షరంన్యూస్)**

వైరా:- రైతు రుణమాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిన ప్రకటన చేయడం అత్యంత మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో రెండు లక్షల రూపాయలు పైన బ్యాంకు లో అప్పు ఉన్న రైతులు రెండు లక్షల రూపాయలు పైన ఉన్న డబ్బు ముందు చెల్లించాలని తర్వాత ప్రభుత్వం ఆ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటనలు చేయడం తో మంత్రి తుమ్మల పైన గౌరవం, నమ్మకం, విశ్వాసం తో ఖమ్మం జిల్లాలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు రెండు లక్షల రూపాయలు పైన అప్పు బ్యాంకు లకు జమ చేశారు అని బొంతు రాంబాబు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తి అయింది అని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అన్నారు. ఎన్నికల సందర్భంగా వరంగల్ రైతు డిక్లరెషన్ లో రైతుకు బ్యాంకు లో ఎంత అప్పు ఉన్న రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.నేడు రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం లేదని ఇది రాష్ట్ర ప్రభుత్వం విధానం గా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో ప్రకటన చేయడం రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు, 2023 డిసెంబర్ 7 న 41 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం అవసరం అని అంచనా వేసి 2024 ఆగస్టు నాటికి 31 వేల కోట్ల రూపాయలు అవసరం అని అంచనా మార్పులు చేసి రెషన్ కార్డు ఆధారంగా కుటుంబ నిర్ధారణ చేసి కుటుంబంలో ఒకరికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది అని నేటికీ తెలంగాణ రాష్ట్రం లో 20.616.89 కోట్ల రూపాయలు - 25.35.964 మంది రైతులకు రుణమాఫీ చేశారు అని అన్నారు ఖమ్మం జిల్లా లో 1.31.760 మంది రైతులకు 912.కోట్ల 10.లక్షల 33 వేల రూపాయలు మాత్రమే మాఫీ పూర్తి చేశారు అని మరో 1 లక్ష 25 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని దీని లో రెండు లక్షల రూపాయలు లోపు అప్పు ఉన్న రైతులు లక్ష మంది రైతులు ఉంటారని రాంబాబు అన్నారు, వ్యవసాయ మంత్రి, డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి స్వంత జిల్లాలో రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ పూర్తి చేయకుండానే అసెంబ్లీ లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయింది అని ప్రకటన చేయడం సరికాదని రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎలాంటి మినహాయింపు లేకుండా పూర్తి చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, గోపవరం సోసైటి డెరైక్టర్ సంక్రాంతి నర్సయ్య,కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.



# చెత్తను డంప్ యార్డ్‌కు తరలించాలి..

ఎక్కడపడితే అక్కడ వేయడం..జనావాసాల...మధ్య కాల్చడం..
డ్రైన్లు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి నీరు.. అక్కడే ..
పందులు దొర్లి, దోమలు వ్యాప్తి చెందుతూ.. అంటువ్యాధులు రెప్పై ప్రమాదం పొంచి ఉంది..
ట్రాక్టర్ రిపేర్ కొచ్చి నా మరమ్మతులు చేపించడం లేదు..
పార్దేవదేహాలను తరలించే వాహనం మరమ్మతులకు దిక్కులేదు.. మరి ఎప్పుడు..
నేను మోనార్క్ ని నన్నెవరూ ఏమి చేయలేరంటూ తల్లాడ గ్రామపంచాయతీ ఈవో...







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/ 25 (అక్షరంన్యూస్)**



గ్రామ పంచాయతీ చెత్తను డంప్ యార్డ్ కు తరలించాల్సి ఉండగా, ఎక్కడపడితే అక్కడ వేయడం, జనావాసాల మధ్య కాల్చడం, డ్రైన్లు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచి, పందులు దొర్లి, దోమలు వ్యాప్తి చెందుతూ, అంటువ్యాధులు రెప్పై ప్రమాదం పొంచి ఉంది, నేను మోనార్క్ ని నన్నెవరూ ఏమి చేయలేరంటూ తల్లాడ గ్రామపంచాయతీ ఈవో వ్యవహార శైలి ప్రజలకు అర్థం కావడం లేదు, ట్రాక్టర్ రిపేర్ కొచ్చి నా మరమ్మతులు చేపించడం లేదు, పార్దేవదేహాలను తరలించే వాహనం మరమ్మతులకు వచ్చి మూలన పడింది, 90 రోజులు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోలేదు, ప్రతి విషయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, కార్యనిర్వహణాధికారి పై తగిన చర్య తీసుకుని, గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి..
### సబ్సిడీ రుణాలు అందించి, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించాలి..
### లోక్ సభలో 377 నిబంధన కింద కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిని కోరిన..
### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**



ఖమ్మం:తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.ఆ వివరాలు ఇలా..దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది. తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు. వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి..
### తెరుచుకున్న ఖమ్మం మధ్య గేటు.

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25( అక్షరంన్యూస్)**





దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు. దాదాపు 4 నెలల పాటు ఈ గేటు మూతపడటంతో.. గాంధీ చౌక్, కమాన్ బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణా కు సైతం స్థబ్దత ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడమే కాకుండా.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వినతి పత్రం కూడా అందజేశారు. వద్దిరాజు వినతికి స్పందించిన రైల్వే మంత్రి మధ్య గేటు ప్రాంతంలో అండర్ పాస్ మంజూరు కు సాధ్యాసాధ్యలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు అక్కడినుంచి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించు, రాకపోకలు పునరుద్దరించాలని ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తి కి స్పందించి అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును సోమవారం రాత్రి ప్రయోగాత్మకంగా తెరిచి, మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్దరించారు. తమ సమస్య పట్ల స్పందించి రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రవిచంద్ర కు గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు సేవకుడు నల్లమలకు శుభాకాంక్షలు తెలిపిన...
### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**

రైతు సేవకుడు, జాతీయస్థాయి లో రైతు పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ,రైతులకు అండగా నిలుస్తూ రైతాంగానికి సేవలు అందిస్తున్న ప్రముఖ రైతు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లమల వేంకటేశ్వర రావు కి ఉగాది పురస్కారం తో సత్కరించడంపై రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎస్ఎఫ్ఐమహాసభలను జయప్రదం చేయాలి.




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 25:**

జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 27న చేపట్టనున్న ఎస్ఎస్ఐఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎస్ఐఐ జిల్లా ఉపాధ్యకుడు పొదల లవకుమార్ అన్నారు. మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారానే విద్యార్థుల సమస్యలు పరిష్కారమవుతాయని, జిల్లా మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాసకర్ల మనిత్ రాజ్, ప్రవీణ్, వరుణ్, జంపన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిజం.. నిశ్శబ్దం..

## ఆడిట్... విచారణ ఏమైంది..?

### అవినీతి ఆరోపణలపై మౌనమేలా..? గోల్ 'మాల్ ' గోవిందమేనా..?

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ కల్లూరు/ మార్చి.25 (అక్షరం న్యూస్)**

రణ ధ్వని శబ్దాల కంటే నిశ్శబ్దం ఎంత భయంకరమో.. నిజాన్ని మభ్య పెట్టడం అంత ప్రమాదకరం. అది ఏదో ఒక రోజు అబద్ధపు గోడలను బద్దలు కొట్టుకుంటూ బయటకు రావడం ఖాయం.15 సంవత్సరాలుగా సెర్ప్ గోడల మధ్యనే నలిగిన స్త్రీ నిధి రుణాలు గోల్ మాల్ వ్యవహారం ఒక్కసారిగా బయటపడడంతో అవినీతి వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ పై వచ్చిన పత్రిక కథనాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టారు. మండలంలో ఏడు క్లస్టర్ లు ఉండగా అవినీతి జరిగిందని అనుమానంతో కొత్తగా వచ్చిన ఏపీఎం బీరవల్లి రాంబాబు ఒక క్లస్టర్ ని ఆడిట్ చేయించగా లక్షల రూపాయలు స్వాహా అయినట్లు బయటపడింది. వెలుగులో స్త్రీనిధి రుణాలు లక్షలలో అవినీతి జరిగిందన్న విషయం మండలంలో చర్చగా మారడమే కాకుండా మిగతా 6 క్లస్టర్ లో ఆడిట్ జరిగితే ఎన్ని కోట్ల రూపాయల అవినీతి వెలుగు చూసే అవకాశాలున్నాయనేది హాట్ టాపిక్ గా మారింది. కానీ రోజులు గడుస్తున్న జరిగిన ఆడిట్ పై చర్యలు కానీ, మిగతా క్లస్టర్ లో ఆడిట్ చేయించాలనే ఆలోచన గాని ఎందుకు చేయడం లేదనేది ప్రశ్నార్ధకంగా మారింది.అవినీతికి ఎవరైన కొమ్ముకాస్తున్నారా..?. లేక నిజాన్ని నిశ్శబ్దంగా ఉంచుదామనుకుంటున్నారా..?.అనేది పలు అనుమానాలు రేకెత్తిస్తుంది.అవినీతి ఆరోపణలపై జిల్లా అధికారి అసిస్టెంట్ డి ఆర్ డి ఏ నూరుద్దీన్, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రవీంద్రనాయక్ విచారణ చేసిన సంగతి అందరికీ తెలిసిందే కానీ వాటికి సంబంధించిన నివేదికలు గాని, విచారణలో ఏం



తేలిందోననేది ఇప్పటివరకు స్పష్టత లేదు. అవినీతి రుజువైందా..? లేదా..? అనేది తెలియదు.ఒకవేళ అవినీతి జరిగి ఉంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. దీనిపై అధికారులు మౌనము వీడాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు అంటున్నారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు కష్టపడి తమ కష్టార్జితంతో స్త్రీనిధి రుణాలు చెల్లిస్తే గ్రామదీపికలు అధికారుల అండదండలతో వాటిని కాజేశారనేది ప్రధాన అంశం.ఆడిట్ నిర్వహణతో ఒక్కసారిగా అవినీతి జరిగినట్లు తేటతెల్లమైంది. కొంతమంది గ్రామదీపికలు చేసిన తప్పుకి స్త్రీనిధి రుణాలు పొందే అవకాశం లేకుండా పోయింది.

అవినీతిపై చర్యలేవి..? తప్పించుకోవడానికి గాని, తప్పుకోవడానికి గాని వీలులేని రికార్డు పరమైన ఆధారాలు,తాము తప్పుచేశామని ఒప్పుకొని రాయించి ఇచ్చిన పత్రాలు ఉన్నప్పటికీ అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేది స్థానికుల ప్రశ్న.ప్రభుత్వ సొమ్ము ఒక రూపాయి అవినీతికి పాల్పడిన ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. కానీ నిరుపేద మహిళల కష్టార్జితం కాజేసిన వారిపై చర్యలుండవని ప్రశ్నిస్తున్నారు.స్త్రీనిధి రుణాలు విషయంలో అవకతవకలకు పాల్పడి ఒక క్లస్టర్ లో 54 లక్షల రూపాయలు అవినీతి బహిర్గతమైన వాటి మీద విచారణ జరిపిన అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అధికారులు నిజాయితీని శంకిస్తున్న పరిస్థితి నెలకొంది.కావున స్త్రీనిధి రుణాలపై జరిగిన అవినీతిపై పటిష్టమైన చర్యలు చేపట్టి వారిపై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయాలని,మిగతా 6 క్లస్టర్ లో వెంటనే ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో

## రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట రైతులకు నష్టం..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ మార్చి/తల్లాడ 25 (అక్షరంన్యూస్)**

మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన 50 ఎకరాల వరి పంట రైతులకు నష్టాన్ని మిగిల్చిన సంఘటన తల్లాడ మండలం వెంగన్నపాలెంలో జరిగింది. వివరాల్లోకెళ్తే...ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంగన్నపాలెం గ్రామానికి కూతవేటు దూరములో మిషన్ భగీరథ పైప్ లైన్ కనకగిరి గుట్టల వద్ద నుండి సత్తుపల్లి వైపు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయటం కోసం రోడ్డుపక్క నుండి వేయవలసిన పైపులు వ్యవసాయ భూముల్లో వరి పొలం మధ్యలో నుండి వేయటంతో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పటివరకు పదిసార్లు పైపులు పగిలిపోయాయి దీంతో భూముల్లో వేసిన పంటలు వాటర్ లీకేజీ పగిలిపోటం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు.మిషన్ భగీరథ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కనీసం వారాల తరబడి చేయకుండా రైతుల్ని ఇబ్బందులకు గురిచేస్తూ పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారు. ప్రశ్నించిన రైతులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయటానికి కూడా వెనకడుగు వేయటం లేదు. పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్న రైతులకు నష్టం జరగకుండా చూడవలసిన అధికారులు తమకేమీ పట్టనట్టు ఉదాసీన వైఖరి అవలభిస్తున్నారు. వరి పంట కోతకు రావడంతో రైతు తన పొలానికి హార్వెస్టర్ మిషన్ ను తీసుకొని వచ్చి ఈరోజు వరి పంటను కోసే టైములో తెల్లవారుజామున ఒక్కసారిగా పైపులైన్ ఎయిర్ వాల్ పగిలిపోవడంతో ఒకసారి గా నీరు బయటకు వచ్చి సుమారు 50 ఎకరాల కోతకు వచ్చిన వరి పంట నీళ్లతో నిండిపోవడంతో ఆ నీళ్లలో చూసిన రైతులు తీవ్ర నష్టాన్ని పొందారు. ఎకరాకు సుమారు 50 వేల రూపాయల నష్టాన్ని అధికారులకు నిర్లక్ష్యం మూలంగా రైతు నష్టపోవాల్సి వస్తుంది. అధికారుల నిర్లక్ష్యం మూలానే తమకు చేతికి వచ్చిన పంట రాకుండా పోయిందని తమకు నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## మృతుల కుటుంబాల ను పరామర్శించిన కనమేని చక్రదర్ రెడ్డి -ఆర్థిక సాయం అందచేత






**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-25(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ కు చెందిన రైతు వరద రాజయ్య ఇటీవలే గుండెపోటుతోమృతి చెందాడము తో వారి కుటుంబాన్ని, గత ఏడు రోజుల క్రితం అనిమేని సత్యం అనారోగ్యం తో మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో.కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి పరామర్శించారు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జల రాజు, ఏ ఎం సీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపిటిసిసభ్యులు శ్రీనివాస్ దుబ్బాక రాజు,మాజీ కో ఆప్షన్ సభ్యులు.షాదుల్ పాప సద్దిమధుసూదన్ రెడ్డి బండి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో

## గాయపడిన బాధితులను పరామర్శించిన..

## టిఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 25 (అక్షరంన్యూస్)**

జూలూరుపాడు మండల పరిధిలోని చీపురుగూడెం గ్రామానికి చెందిన 25 మంది కూలికి వెళ్తుండగా పడమట నర్సాపురం పెద్ద వాగు వద్ద టాటా ఏస్ వాహనం టైర్ పేలి బోల్తా పడింది. ఈ విషయం తెలుసుకొని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు , వారిని ఆసుపత్రిలో పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాధితులకు సరైన వైద్యం అందిస్తుందని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గుగులోత్ మహేష్ మరియు తదితరులు నాయకులు ఉన్నారు .





# డయగ్నోసిస్ కేంద్రాలను డిఎం అండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 25 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి పెద్దపల్లి టౌన్ లోని ప్రైవేట్ డయాగ్నో సిస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి నగర్ లోని లక్ష్మి శ్రీనివాస డయాగ్నొస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్, కమాన్ రోడ్ లైన్ లో గల ప్రైమ్ డయాగ్నొస్టిక్ సెంటర్ లను తనిఖీ నిర్వచించారు. రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. గత తేది లలోని ఇమేజింగ్ లను కూడా చూశారు. "పుట్టబోయేది ఆడబిడ్డా, మగ బిడ్డా అని ఇక్కడ చెప్పబడదు, అది చట్ట రీత్యా నేరం" అని బోర్డు లు అందరకి అగుపడేలా పెట్టాలి అని అన్నారు. తదనంతరం నక్షత్ర కంటి దవాఖానా, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్, అనీస్ హోమియో క్లినిక్ లను తనఖి చేశారు. చిన్న లోపాలు ఉంటే సరిచేసుకోవాలి అన్నారు. అట్టి వాటికి నోటీసు ఇస్తాం అని అన్నారు. ప్రైస్ లిస్ట్ ప్రకారం మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక చర్యలో భాగంగా ఫైర్ ఎక్స్టింగ్ విషర్ లను గోడకు బిగించాలి. వాటిలోని గ్యాస్ ను ఎక్స్పైర్ కాగానే కొత్త గ్యాస్ నింపించాలి అని అన్నారు. బయో మెడికల్ వేస్టేజ్ ను ప్రాపర్ గా డిస్పోజ్ చేయాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలి అని అన్నారు లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోర్టుకు హాజరు కాని వ్యక్తికి రిమాండ్



**పెద్దపల్లి టౌన్ మార్చి 25 అక్షరం న్యూస్**

కోర్టు కు హాజరుకాకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న చంద్రగిరి రమేష్. తండ్రి పోచయ్య అంబేద్కర్ కాలనీ పెద్దపల్లి అతనిపై పెద్దపల్లి జుడీషియల్ మేజిస్ట్రేట్ నాన్ బెయిల్ వారెంట్ జారీ చేయగా దానిపై పెద్దపల్లి ఎస్ఐ అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది

## సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in% నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్ ఆదేశాల మేరకు రామగుండం సింగరేణి వీటీసీలో గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఏ. శంకర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు.అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి మరియు నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబం కు ఆర్థిక సాయం అందచేత




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-25(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ కు చెందిన రైతు వరద రాజయ్య ఇటీవలే గుండె పోటుతో మృతి చెందాడు...మృతుడు దినసరి కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవారు.రాజయ్య హఠాన్మరణంతో భార్య పద్మ ఒంటరి అయ్యింది.రెక్కడితే కానీ డొక్కా ఆడని బాధితులకు అండగా ఉండాలని సామజిక మాధ్యంలో దాతలు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు కోరగా పలువురు తో పాటు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి చేతుల మీదుగా రు. 10,000 వేల రూపాయల ఆర్థిక సాయం మృతుని కుటుంబం కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, కొండం రాజిరెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి యూత్ నాయకుడు రంజాన్ నరేష్, దుబ్బాక రాజు, కొండల్ రెడ్డి, ఎద్దండి మహేందర్, అనమేని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెబ్బవరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు "సువిధ వికాస్" ట్రస్ట్ చే సైకిళ్ల పంపిణీ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మం, రెబ్బవరం ఉన్నత పాఠశాల లో పలు గ్రామాల నుండి వస్తూ విద్యనభ్యసిస్తున్న ఏడుగురు తల్లి తండ్రి లేని అనాథ విద్యార్థుల కు సువిద ఇంటర్నేషనల్ ట్రస్ట్ – అమెరికాకు అనుభందం గా నడుస్తున్న వైరా మం అష్ణగుర్తి గ్రామానికి చెందిన "సువిధ వికాస్ ట్రస్ట్" వారిచే సైకిళ్ల పంపిణీ రెబ్బవరం ఉన్నత పాఠశాల లో ఈరోజు ట్రస్ట్ బాధ్యులు అమరనేని మన్మధరావు, వేంసాని వెంకటి వారి చేతుల మీదుగా జరిగిందని తెలిపారు.

ఈ సందర్భం గా ట్రస్ట్ ప్రధాన బాధ్యులు మన్మధారావు మాట్లాడుతూ బీద విద్యార్థులు చదువులు సాఫీ గా కొనసాగడానికి సువిధ ట్రస్ ఉపకార వేతనాలు,లాప్టాప్ లు,బీద మహిళలకు కుట్టు మిషన్లు అందించడమే కాక రైతులకు పనిముట్లు,పచ్చదనం పెంచడానికి మొక్కలు పంపిణీ చేస్తూ,అనాధ విద్యార్థులకు ఈ రోజు రెబ్బవరం,లో ఉన్నత పాఠశాలలో ఏడుగురు అనాధ విద్యార్థులకు సైకిళ్ళు అందజేసి నట్లు,అలాగే రాబోయే పదవ తరగతి ఫలితాల్లో కూడా ప్రతిభ చూపే విద్యార్థులకు ఒక్కో పాఠశాల నుండి ఫస్ట్ వచ్చిన వారికి రూ ఐదు వేల రూపాయలు అందజేస్తామని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వైరా మండల విద్యా శాఖాధి కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు,అమ్మా ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీమతి ఆకుల లలిత,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గంగవరపు వెంకట్రావు, ఉపాద్యాయులు కిరణ్, లలిత, భవాని, సూర్యం, శ్రీనివాసులు, నరసింహారావు, దొడ్డావర ప్రసాద్, మోహన్ రావు, సరస్వతి, భాగ్యలక్ష్మి,వ్యాయామ ఉపాద్యాయులు చంద్రశేఖర్, అక్బర్, లక్ష్మి,శ్రీలత లు పాల్గొన్నారు. ఆసిఫ్, నాగులీమ్ర, సాహిదా బీ, మీరాబీ, నరేష్, నవీ%శీ%దర్, వరుణ్ లకు సైకిళ్ళు అందజేశారు.

## మున్సిపల్ ఆదాయం పెంచుకొని

# పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**100% పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ**

**వాస్తవిక బడ్జెట్ లను రూపొందించి వాటి అమలుకు కృషి చేయాలి**

**ఆదాయం పెంచుకునేలా పట్టణాలలో పన్నుల రీ-అసిస్మెంట్ చేయాలి**

**3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి - 25 అక్షరం న్యూస్**

అనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై లిఅదనపు కలెక్టర్ అరుణ శ్రీలి తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు. మన మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే మన వార్డులు డివిజన్లలో మరింత అభివృద్ధికి అవకాశం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్భంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100% పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం పట్టణాలను సుందరంగా, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందనీ, ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. పట్టణాలలో ఆదాయం మార్గాలు పెంచుకునేందుకు పన్నుల అవసరమైన చోట రీ - 



అసెస్మెంట్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలనీ తెలిపారు. పట్టణాలలో ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని , ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు ముందుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు

## వెంటనే అమలు చేయాలి

**పెద్దపల్లి కేంద్రంలో కునారం పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కా "జాన్ వెస్లీ**

**పెద్దపల్లి టౌన్ మార్చి 25 అక్షరం న్యూస్**

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దాదాపు100 బైకులతో ర్యాలీతో స్వాగతం పలికిన సిపిఎం పార్టీ పెద్దపల్లి మండల శ్రేణులు. ర్యాలీ అనంతరం పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ కి పూలమాల వేశారు అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సమస్యలపై సర్వేలు చేయడం జరుగుతుందని ఆ సర్వేల ద్వారా వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఒక బస్సు ప్రయాణం తప్ప మిగతావి ఏమి అమలు జరగలేదని అన్నారు మహిళలకు 2500 ఇస్తామన్నది అమలు జరగలేదని వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని ఇవ్వలేదని ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల ఇస్తామన్నది అమలు జరగలేదని అన్నారు అలాగే రైతుబంధు పంట రుణమాఫీ గాని ఇలాంటి చర్యలకు పూలుకోలేదని అలాగే రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని వాళ్ళు ఉన్నారని వాళ్లకి ఇల్లు అమలు 



చేస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా చెప్పింది కానీ ఇప్పటివరకు ఎవరికీ కూడా ఇండ్లు ఇవ్వలేదని అన్నారు రెండు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి భూ పోరాటం చేయడం జరుగుతోందని అన్నారు. గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఇల్లు కట్టుకోవడానికి 500000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల కూనారం రైల్వే బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని జిల్లాలో పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే కార్మికులకు వేతనాలు పెంచకుండా మోసం చేసిందని అన్నారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఈ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ రాష్ట్ర నాయకులు బిక్షమయ్య కోట రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్ సీపెల్లి రవీందర్ జి జ్యోతి మండల కమిటీ సభ్యులు మోదంపల్లి శ్రావణ్ జిల్లాల ప్రశాంత్ సీపెల్లి దిలీప్ నవీన్ వెంకటస్వామి ఖాజా రాజమలు సాగర్ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం కమిషనరేట్ పరిధిలో గంజాయి నేరాలు దొంగతనాలు

## నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచాలి

**చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూలి**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది.సిపి గారు మాట్లాడుతూ … ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, %ంఎ, ర% కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారుప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా







సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ కి ఘన స్వాగతం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మొదటిసారి పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మేడిపల్లి సెంటర్లో ఘనంగా స్వాగతం పలికింది. వారికి స్వాగతం సూచికంగా ఏరియా కార్యదర్శి ఎం రామాచారి జాన్ వెస్లీ కి, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కామ్రేడ్ బి బిక్షమయ్య కి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర కమిటీ నుండి జిల్లాకు పార్టీ గైడ్ అయిన కామ్రేడ్ కే భూపాల్ కి జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్ పార్టీ కండువాలు కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందలాదిమంది పార్టీ, ప్రజాసంఘాల,నాయకులు కార్యకర్తలు నినాదాలతో ప్రాంతాన్ని హోరెత్తించారు. అనంతరం 200 బైక్లతో ర్యాలీ నిర్వహించారు . అనంతరం ఎఫ్సిఐ కార్నర్ లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి గారలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు, వి కుమార స్వామి, ఏ మహేశ్వరి సీనియర్ నాయకులు తుమ్మల రాజారెడ్డి గార్లతో పాటు జిల్లా కమిటీ సభ్యులు, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, మండే శ్రీనివాస్, టి రవీందర్, పి నాగలక్ష్మి, డి రాఘవరెడ్డి కే పురుషోత్తం, ముత్తునూరి సంపత్, అక్కపాక శంకర్, ఈ భూమయ్య, ఈ రాజేశ్వర్, ఉపేందర్, నాగమణి రాంబాబు , సిహెచ్ పుష్ప, సప్న తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసిలో బ్రిటిష్ పరిపాలన నడుస్తుందా..!!?

**గెట్ మీటింగ్ కు ఆంక్షలా..!!?**

**ఎన్టిపిసి యాజమాన్యం తీరు మార్చుకోవాలి..**

**జేఏసీ నాయకులు కౌశిక్ హరి, కదారి సునీల్...**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి లో మంగళవారం ఉదయం కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలపై గెట్ మీటింగ్ నిర్వహించారు.ఈ గేట్ మీటింగ్ కు ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక్ హరి, బి ఎం ఎస్ నాయకులు టి శ్రీనివాస్.లు మాట్లాడుతూ ఎన్టిపిసి లో కార్మికుల సమస్యలు పరిష్కారం గురించి గెట్ మీటింగ్ లో కార్మికుల అభిప్రాయాలు సేకరించడానికి ఆనవాయితీగా వచ్చే గేట్ మీటింగ్ లో ఎన్టిపిసి యాజమాన్యం ఆంక్షలు పెట్టడం జేఏసీ కార్మిక నాయకులను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టుకోవడం. ఇది బ్రిటిష్ పరిపాలనను మైమరపిస్తుందని అన్నారు. ఎన్ టి పి సి యాజమాన్యం సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని మర్చిపోయిందని డిపెండెంట్ ఎంప్లాయ్ కి అలవెన్స్ కటింగ్ చేస్తున్నారని 60 సంవత్సరాలు రాకుండానే తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని.కొత్తగా నిర్మాణం అవుతున్న కంపెనీలో పనులు బ్రోకర్ల ద్వారాఅమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఇది కార్మిక విద్రోహ చర్య అని అన్నారు.ఎన్టిపిసి యాజమాన్యం కార్మికుల అంగీకరించి చేసిన అగ్రిమెంట్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జెఏసి అన్ని కార్మిక సంఘాలు విచ్చినం కాకుండా ఐక్యంగా ఎన్టిపిసి యాజమాన్యంతో రావాల్సిన హక్కుల కై సంఘటిత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ జేఏసీ గేట్ మీటింగ్ లిఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్, కార్మిక నాయకుడు శనిగల శ్రీనివాస్, ఎన్టిపిసి క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డపాక లక్ష్మణ్,ఎం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి



**పెద్దపల్లి టౌన్ మార్చి 25 అక్షరం న్యూస్**

మతిస్థిమితం లేని మహిళ భద్రత గురించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు మంథని వెంకటేశ్వర్లు లక్ష్మీ నర్సయ్య బొబ్బిలి సత్యనారాయణ లేక మేరకు జిల్లా కలెక్టర్ ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న మతిస్థిమితం లేని మహిళ గురించి సమాచారం తెలుసుకుని ఆమెకు తగిన న్యాయం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావుకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది వారి ఆ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి సఖి కేంద్రం సిబ్బందికి కేసును అప్పగించడం జరిగింది సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న 25.03.2025 న ఎంబి గార్డెన్ పక్కన ఉన్నటువంటి మతిస్థిమితం లేని మహిళ దగ్గరికి వెళ్లి ఆమె పరిస్థితి దయనీయంగా ఉండడం గమనించి సఖి సిబ్బంది సఖి కేంద్రం నిర్వాహకురాలు దారవేని స్వప్న ఐటీ శ్రీనివాస్ సెక్యూరిటీ సందీప్ మల్టి పర్పస్ వర్కర్ కవిత మరియు ఎఫ్ఆర్ఓ స్వర్ణలత పెద్దపల్లి పోలీస్ స్టేషన్ డబ్ల్యూపిసి సుజాత శ్రీలతలు మరియు సేవాభావం కలిగిన పరమేశ్ ఇంకా చుట్టుపక్కల వాళ్ల సహకారంతో సఖి సిబ్బంది ఆమెకు స్నానం చేపించి కొత్త దుస్తులు వేసి టిఫిన్ చేయించి ఆమెను హైదరాబాదులో ఉన్నటువంటి అమ్మానాన్న ఆశ్రమం కు పంపించడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు పెద్దపల్లి సఖి కేంద్రం అత్యవసర వాహనంలో తీసుకు వెళ్లడం జరుగుతుంది అన్నారు మతిస్థిమితం లేని మహిళను చూసి చెలించి ఆమెను అమ్మానాన్న ఆశ్రమానికి తీసుకు వెళ్ళడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను ఆశ్రమంలో ఆమెకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు

# స్విస్ ఖాతాల జప్తు జరగలేదు.. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్




అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ కంపెనీ ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం జప్తు చేసిందంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది. అయితే, వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలని, కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది. అదానీ గ్రూప్‌తో సంబంధముందని చెబుతున్న కంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్ల (రూ.2,600 కోట్ల)కు పైగా నిధులను జప్తు చేసిందని స్విస్ వార్తా సంస్థ 'గోథమ్ సిటీ' తన కథనంలో పేర్కొంది. ఈ కథనానికి సంబంధించిన లింక్‌ను హిండెన్‌బర్గ్ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ (బీవీఐ), మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని.. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా వివాదాస్పదమైంది. ఈ క్రమంలోనే హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఆ నిరాధార ఆరోపణలను మేం నిస్సందేహంగా తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఏ స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. ఆ కథనంలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేగాక, ఖాతాలకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకమైనవి. చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం" అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూప్ తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ పరువుకు భంగం కలిగించేందుకు, మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది. ఈ ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించింది.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ మార్కెట్ సూచీలు

అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 188 పాయింట్లు కుంగి 82,773 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 62 పాయింట్లు తగ్గి 25,326 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.92 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ50 సూచీలో ఏషియన్ పెయింట్స్, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టాటా మోటార్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో, నెస్లే, ఇండసిండ్ బ్యాంక్, బజాజ్ ఆటో, విప్రో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, గ్రాసిమ్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2597 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. గురువారం నాటికి విదేశీ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.7,695 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.1,801 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.




# బిజినెస్

## వేల సంఖ్యలో టీసీఎస్ ఉద్యోగులకు ఐటీ శాఖ పన్ను నోటీసులు




ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది. సుమారు 30 నుంచి 40 వేల మందికి ఈ నోటీసులు అందినట్లు సమాచారం. మూలం వద్ద పన్ను కోతవిషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది. సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టీడీఎస్‌కు సంబంధించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టీడీఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటీ చట్టం సెక్షన్ 143 (1)కి లోబడి సెప్టెంబర్ 9న ఐటీ శాఖ ఈ నోటీసులు జారీ చేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు సైతం నిలిపివేసినట్లు సమాచారం. ఐటీ శాఖ నోటీసులపై స్పందించిన టీసీఎస్.. అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఈవిషయమై ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది. అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి! శబ్దం లేనిదే మనిషి లేడు. అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు. మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి. ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి. పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి. శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి. అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది. కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా? నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి. చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం. కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం. పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం. వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది. శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



## మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు. పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. చర్మ ఆరోగ్యానికి మంచిది: మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది. ఎముకలు బలంగా: మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి. కండరాలు ఆరోగ్యం: పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి. గుండె ఆరోగ్యం: మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది. శరీరానికి చల్లదనం ఇస్తుంది: మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం: మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

## బాలింతల ఎముకలకి అంత బలం... ఎలా?

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు. తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట. దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



# డోంగ్లీ తహసీల్దార్ గా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ



మద్నూర్ / మార్చ్ 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

డోంగ్లీ తహసీల్దార్ గా క్రాంతి కుమార్ మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించడం జరిగింది . ఇక్కడ విధులు నిర్వహించిన రేణుక చౌహన్ బదిలి భాగంగా గాంధారి తహసీల్దార్ గా వెళ్లడం జరిగింది. మొహమ్మద్ నగర్ లో విధులు నిర్వహించి డోంగ్లీ తహసీల్దార్ బాధ్యతలు అప్పగించడం జరిగింది . తహసీల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ డోంగ్లీ మండల ప్రజలు , విద్యార్థులకు తహశీల్ కార్యలయం నుండి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు . విద్య కోసం అవసరమగు ఆదాయ ధ్రువీకరణ , కులం సర్టిఫికెట్లు , వ్యవసాయ రైతులకు సంబంధించిన పట్టా పాస్ బుక్ లు , ప్రజల సమస్యలు ఉన్నా నేరుగా తహశీల్ కార్యాలయం కు వచ్చి పనులు నిర్వహించుకోవలని కోరారు . సమస్యలు ఉన్నా ప్రతి సోమవారం ప్రజా వాణి ద్వారా వినతి పత్రాలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు . తహసీల్ కార్యాలయ సిబ్బంది తహసీల్దార్ క్రాంతి కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. డోంగ్లీ నూతన మండలం ఏర్పడ్డప్పుడు క్రాంతి కుమార్ ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించడం తో మండల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండటం తో కార్యాలయం ద్వారా ప్రజల యొక్క పనులు వేగవంతంగా జరుగుతాయి.

## గన్నవరం లో వాటర్ వెల్ ప్రారభించిన వైరా కానిస్టేబుల్ ఎస్ కె. పాషా.





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 25 అక్షరంన్యూస్)

వైరా మండలం గన్నవరం గ్రామంలో కొత్త కాలనీలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా వేయించిన వాటర్ వెల్ ను కానిస్టేబుల్ ఎస్ కె పాషా, హెూంగార్డ్ జె. కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ యం. జాకబ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గన్నవరం ఎస్ సి కాలనీలో దాదాపు 60 వేల రూపాయలతో బోర్ వెల్ ను ఏర్పాటు చేసి కాలనీలోవాసులకు నీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ అవకాశాన్ని కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సొసైటీ సభ్యులు యన్. జాన్, స్థానిక పాస్టర్ ఆదూరి ఆనందం, మణి, కారుమంచి జయరావు,కారుమంచి దావీదు, కారుమంచి జోజి కారుమంచి జయరావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి, ముప్వా అభిమాని కుమార్తె 'మోక్ష శ్రీ' జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మానస నాని



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: గుడిపాడు రోడ్డు కాలనీ వాసి, పొంగులేటి, ముప్వా అభిమాని పొండ్ల మల్లికార్జునరావు, అనూష దంపతుల కుమార్తె 'మోక్ష శ్రీ' మొదటి జన్మదిన వేడుకల్లో మానస నాని పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


## ఎన్టిపిసి టౌన్షిప్ సి టైప్ క్వార్టర్ చోరీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ లో అధికారిగా పనిచేస్తున్న కునుకు శ్రీనివాసరావు అనే అధికారి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి సుమారు 20 వేల రూపాయల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ మంగళవారం సాయంత్రం తెలిపారు. పర్మినెంట్ టౌన్షిప్ సి టైప్ క్వార్టర్ ఉంటున్న కునుకు శ్రీనివాసరావు నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లి వచ్చేసరికి తలుపులు పగలగొట్టి ఉన్నాయని అన్నారు. కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గతంలో కూడా సి టైప్ క్వార్టర్లలో దొంగతనం జరిగింది. ఎన్టిపిసి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై సమావేశం..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 25 (అక్షరంన్యూస్)

'ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై మంగళవారం బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు..దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అని

ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని."ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో

"ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్థవర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెల్లుతుంది,ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి కావున మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల స్థాయి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం పార్టీ లకు అతీతంగా యువకులు,మేధావుల బాగ స్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని ఇది ఒక మంచి కార్యక్రమం కావున ప్రజలందరికి వివరిస్తూ మనమందరం బాధ్యత అని తెలియజేశారు, కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలెక్షన్ మండల కన్వీనర్ సంగీతం సాయి చంద్.రాయల రమేష్, బాలాజీ నాయక్,

వేమారెడ్డి, పులి వెంకటేశ్వర్లు ,ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, వేము అశోక్, కటికీ నరసింహారావు, గురునాధం, సామినేని వెంకటేశ్వరావు, పులి వెంకటేశ్వర్లు, ఇద్దనపూడి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై సమావేశం..





మ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 25 (అక్షరంన్యూస్)

'ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై మంగళవారం బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం

జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు..దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అని

ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని."ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో

"ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకులు గా గెలిచి,గెలిచిన తర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెల్లుతుంది,ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి కావున మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల స్థాయి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం పార్టీ లకు అతీతంగా యువకులు,మేధావుల బాగ స్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని ఇది ఒక మంచి కార్యక్రమం కావున ప్రజలందరికి వివరిస్తూ మనమందరం బాధ్యత అని తెలియజేశారు, కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలెక్షన్ మండల కన్వీనర్ సంగీతం సాయి చంద్.రాయల రమేష్, బాలాజీ నాయక్,

వేమారెడ్డి, పులి వెంకటేశ్వర్లు ,ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, వేము అశోక్, కటికీ నరసింహారావు, గురునాధం, సామినేని వెంకటేశ్వరావు, పులి వెంకటేశ్వర్లు, ఇద్దనపూడి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి అంగడి ఆదాయం రూ.52.93 లక్షలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 25: రఘునాదపల్లి అంగడి నిర్వహణ కోసం 2025-26 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలో నల్గొండ జిల్లా నార్కట్ పల్లికి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు రూ.52.93 లక్షలతో అంగడిని దక్కించుకున్నాడు. తెలంగాణలోనే పేరుగాంచిన గొర్రెలు, మేకలు విక్రయించే అంగడిని మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తారు. బహిరంగ వేలం పాటలో 20 మంది పాల్గొనగా, రెండవ స్థానంలో పొరాండ్ల రమేష్ రూ.52.92 లక్షల వరకు పాట పాడగా, దూదిమెట్ల వెంకటేశ్వర్లు రూ.52.93 లక్షలకు పాట పాడి అంగడిని దక్కించుకున్నారు. అంగడి నిర్వహణకు 1 ఏప్రిల్ 2025 నుండి 31 మార్చి 2026 వరకు కాల పరిమితి ఉంటా ది వేలం పాట కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూపరాణి మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, హజ్మత్, దీప,కర్రె రవి తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు ఆపద్బాంధవుడు సయ్యద్ ఇమామ్..

- మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ..
- రంజాన్ సందర్భంగా కులమతాలకు అతీతంగా వెయ్యి మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం :ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలో సయ్యద్ ఇమామ్ ముందు వరుసలో ఉంటాడు తన సొంత తండ్రి పేరు మీద హాల్ హాజ్ మదర్ సాహెబ్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు లాగా తన వంతు సహాయం అందిస్తూ వారికి చేదోడువాదులుగా ఉంటూ ఎంతోమంది మేధావుల రాజకీయ నాయకుల అధికారుల మన్ననలను మనలను మనలను సొంతం చేసుకున్నాడు ఆయనే సయ్యద్ ఇమామ్ మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన సయ్యద్ ఇమామ్ చిన్నతనంలోనే తన తండ్రి కష్టపడి సయ్యద్ ఇమామ్ ను చదివించాడు ఆయన బాల్యం మండల పరిధిలోని జల్లేపల్లి స్కూల్లో విద్యాభ్యాసం నిర్వహించగా అనంతరం హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తనదైన ముద్ర వేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగాడు ఎంత ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రుల సొంత ఊరు విద్యాభ్యాసం నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా తన తండ్రి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు నిరుపేదలకు తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నాడు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వరదలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పూర్తిగా ఆకేర్ వరద ఉధృతిలో గ్రామం పూర్తిగా కొట్టుకుపోగా నిరాశయులుగా ఉన్న రాకాసి తండా ప్రజలకు తన వంతు సహాయంగా మొదటిసారిగా వారిని గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా ఆయనను ఆదర్శంగా తీసుకున్న ఎంతోమంది స్వచ్ఛంద సంస్థలు వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సంవత్సరం మండల పరిధిలోని సుమారు 1000 మందికి తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ హాజరై నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థాయి కలిగి ఉన్న కొంతమందికే సేవా దృక్పథం కలిగి ఉంటుందని అలాంటి కోవకు చెందన సయ్యద్ ఇమామ్ ను ఆయన ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి చింత వీరారెడ్డి గ్రామ పెద్దలు సయ్యద్ పెద్ద మదర్ సాహెబ్ మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సైదా సిపిఎం నాయకులు షేక్ ఇమామ్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇమామ్ మాజీ సర్పంచ్ కరీం ట్రస్ట్ కో చైర్మన్ సిలార్ షేక్ ఖాసిం రాజ్వి సయ్యద్ కాసిఫ్ టిఆర్ఎస్ నాయకులు షేక్ చందు కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం మండల కాంగ్రెస్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.



# రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ..

- దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు ..
- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం ..
- భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ..
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం..
- భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం..
- సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు .





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు

కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

### అడిగిందే తడవుగా ....

ఆదివారం రోజున ఆలయ ఈవో, పండితులు ముఖ్య మంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.


### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది







# పార్లమెంట్ ముట్టడి విజయవంతం

- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతికుమార్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 25: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా యువతపై చూపిస్తున్న నిర్లక్ష్యంతో రోజురోజుకు పెర గుతున్న నిరుద్యోగ సమస్యకు నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చీబ్ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమం విజయవంతమయిందని జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష బొనాసి క్రాంతికుమార్ తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్, గణేష్ గౌడ్, ప్రదీప్ యాదవ్, మదాసు హరీష్, నానిబాబు, అభిరామ్ నాయక్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ ఇంట్ల నీళ్లు మరి ఎట్లా రైతులకు అందేది ఎట్లా



ఓదెల/పెద్దపల్లి మార్చి 24(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని డి 86 కాలువకు 44ఎల్ ఉపకాలవ కు దాదాపు 8 నుండి 9 కిలోమీటర్ల దూరం ప్రవహించి రైతుల కష్టాలు పంటలను కాపాడే 44ఎల్ కాలువ డి 86 సమీపంలోనే శిథిలమై కూల్పోవడానికి సిద్ధంగా ఉంది ఇది శిథిలమవడంతో నీళ్ల చివరి వరకు అందలేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎస్సారెస్పీ అధికారులు వెంటనే స్పందించి ఈ తుమ్మును మరవతు చేయించి చివరి ఆయకట్టు వరకు కొమిర అబిడిపల్లి రాజపేట కాల్వ శ్రీరాంపూర్ గంగారం శివారులో అనేక ఎకరాల రైతులకు నీరు అందించాలని పలువురు రైతులు కోరుచున్నారు అధికారులు నీటి ప్రవాహం ఎంత వదిలిన ఇలాంటి తుమ్ములు పగిలిపోవడంతో నీరు చివరిదాకా అందడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికిచ్చిన పంట ఎండిపోయే ప్రమాదం ఉన్నందున వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు మీరు అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు

## ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి..

- సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు.
- ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిరసన ర్యాలీ.
- మండుతున్న ఎర్రటి ఎండలో మానవహారం...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 25 (అక్షరంన్యూస్)

సోమవారం హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఆడబిడ్డలైన ఆశ వర్కర్లను అతి కిరాతకంగా హింసించి అరెస్టు చేయడాన్ని ఖండించాలని సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు అన్నారు. అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సిఐటియూ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండుతున్న ఎర్రటి ఎండలో

మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు సంకర సుధాకర్, పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆశా వర్కర్లకు ఫిక్సుడ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో ఆశ వర్కర్లను ఎక్కడికక్కడే అరెస్టు చేసి బంధించారని తెలిపారు. హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లను అతి కిరాతకంగా అరెస్టు చేసే సమయంలో పలువురు ఆశా వర్కర్లకు గాయాలు అయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు అడిగేది గొంతెమ్మ కోరికలు కావని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు శైలజ, సుజాత, ప్రమీల, రేణుక, ఆదిలక్ష్మి, హైమావతి, సునీత, దీప, వెంకటరమణ, నాగేంద్ర విజయ తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై పలువురి ఆగ్రహం



యంగ్ హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాబిన్ హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ వార్నర్ పై చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్‌ను ఉద్దేశించి, "రేయ్ డేవిడ్, వచ్చి క్రికెట్ ఆడవయ్యా అంటే పుష్ప డైలాగులు వేస్తావా, దొంగ ములిలి కొడకా, నువ్వు మామూలోడివి కాదు రోయ్ వార్నరూ" అంటూ సరదాగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో వార్నర్ అభిమానులు తీవ్రంగా స్పందించారు. కొందరు ఈ వ్యాఖ్యలను హాస్యంగా తీసుకోగా, మరికొందరు రాజేంద్ర ప్రసాద్ మాటలను అనుచితంగా భావించి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టార్ క్రికెటర్ ను ఇలా అవమానించడం కరెక్ట్ కాదు అంటూ ఫైర్ అవుతున్నారు. వార్నర్ చాలా మంచి వ్యక్తి అని అతన్ని ఇలా సినిమా పేరుతో అవమానించడం సరికాదు అంటూ ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతున్నారు. కాగా రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యలను వార్నర్ సీరియస్ గా తీసుకోలేదని దర్శకుడు వెంకీ కుడుముల తెలిపారు.

## పండండి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్



బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్దం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.

## మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కవగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.

# చిత్రోదయం

## క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ



చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

## పవన్‌కళ్యాణ్ గురువు హుస్సేనీ మృతి

### పవన్‌కళ్యాణ్‌తోపాటు పలువురి సంతాపం

ప్రముఖ కోలీవుడ్ నటుడు, పవన్ కళ్యాణ్ గురువు షిహాన్ హుస్సేనీ(60) కన్నుమూశారు. కొన్నిరోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతని మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.

ప్రముఖ మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుస్సైనీ గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. నేను ఆయన వద్ద కరాటే శిక్షణ పొందాను. మార్షల్ ఆర్ట్స్ గురు హుస్సైనీ అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల కిందటే తెలిసింది. వారి ఆరోగ్యం గురించి చెన్నైలోని నా మిత్రుల ద్వారా వాకబు చేసి, విదేశాలకు పంపించి మెరుగైన వైద్యం చేయించాల్సి ఉంటే అందుకు తగిన ఏర్పాట్లు చేస్తానని తెలిపాను. అలాగే ఈనెల 29వ తేదీన చెన్నై వెళ్ళి హుస్సైనీ గారిని పరామర్శించాలని నిర్ణయించుకొన్నాను. ఇంతలో దుర్వార్త వినాల్సి రావడం అత్యంత బాధాకరం. హుస్సైనీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. చెన్నైలో హుస్సైనీ కరాటేను చాలా కఠినమైన నియమ నిబంధనలతో నేర్పేవారు. ఆయన చెప్పినవి కచ్చితంగా పాటించేవాడిని, తొలుత ఆయన కరాటే



నేర్పేందుకు ఒప్పుకోలేదు. ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం లేదు, కుదరదు అన్నారు. ఎంతో బతిమాలితే ఒప్పుకొన్నారు. తెల్లవారుజామునే వెళ్ళి సాయంత్రం వరకూ ఆయన దగ్గర ఉంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ శిక్షణ పొందాను. తమ్ముడు చిత్రంలో కథానాయక పాత్ర కిక్ బాక్సింగ్ నేర్చుకొనేందుకు కఠోర సాదన చేసే సన్నివేశాలకు నాటి నా శిక్షణ అనుభవాలు దోహదం చేశాయి. హుస్సైనీ గారి శిక్షణలో సుమారు మూడు వేల మంది బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరారు. హుస్సైనీ గారు తమిళనాడులో ఆర్చరీ క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేశారు. హుస్సైనీ గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అంటూ పవన్ రాసుకోచ్చాడు.

## ప్రభాస్ కార్ కలెక్షన్ చూస్తే మతిపోవాల్సిందే.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ ఆకట్టుకుంటున్నాయి. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ మూవీలో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపిస్తుండడంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని తెగ వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. త్వరలోనే ఈ సినిమా అడియన్స్ ముందుకు రానుంది. అలాగే తన కొత్త ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టాడు డార్లింగ్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ప్రభాస్ లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్, రెమ్యునరేషన్ గురించి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ప్రభాస్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.100 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం డార్లింగ్ ఆస్తి రూ.240 కోట్లకు పైగా ఉంటుందట. ఇక ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు దాదాపు



రూ.2 కోట్లు తీసుకుంటాడని సమాచారం. అంతేకాకుండా ప్రభాస్ వద్ద కార్ కలెక్షన్ చూస్తే దిమ్మతిరిగిపోద్ది. ప్రస్తుతం డార్లింగ్ వద్ద రోల్స్ రాయిస్ ఫాంటమ్ కారు ఉంది. ఈ కారు విలువ రూ.8 కోట్లు. ఇండస్ట్రీలో అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, అమితాబ్ బచ్చన్ వద్ద మాత్రమే ఈ కారు ఉందట. అలాగే డార్లింగ్ దగ్గర రూ.2.08 కోట్ల విలువైన జాగ్వార్ %శజీ=% కారు సైతం ఉంది. అలాగే రూ.1 కోటి విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారుతోపాటు.. డార్లింగ్ గ్యారేజీలో లాంబోర్గినీ అవెంటడోర్ రోడ్ స్టర్ కారు ఉంది. దీని విలువ రూ.6 కోట్లు ఉంటుంది. అలాగే రూ.68 లక్షల విలువైన %దీవీఔ శ%3 ఉన్నాయి. ప్రస్తుతం రాజాసాబ్ సినిమాతోపాటు డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఒక సినిమా.. సలార్ 2 చిత్రాల్లో నటిస్తున్నాడు డార్లింగ్.

## నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్

### వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల



ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.

## ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక



తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# కెప్టెన్ రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా చీవాట్లు!

### గోయెంకాపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపాటు

లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. గతేడాది ఎస్ఆర్‌హెచ్ చేతిలో దారుణ ఓటమి తరువాత కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై కోప్పడిన సంజీవ్.. తాజాగా ఢిల్లీ చేతిలో లక్నో టీమ్ ఓడిపోవడంతో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్‌కు చీవాట్లు పెట్టినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంజీవ్-పంత్ మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), మిచెల్ మార్ష్ (72) రాణించారు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఓ దశలో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి వైపు పయనించింది. అశుతోష్ శర్మ (66 నాటౌట్), విప్రాజ్ నిగమ్ (39) సంచలన బ్యాటింగ్‌తో ఢిల్లీని గెలిపించారు. ముఖ్యంగా అశుతోష్ శర్మ చివరి వరకు క్రీజ్‌లో నిలబడి టీమ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ ప్రదర్శన ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. వేలంలో రూ.27 కోట్లకు దక్కించుకుంది లక్నో. అయితే తొలి మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్.. ఒక



పరుగు చేయకుండానే డకౌట్ అయ్యాడు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు.. కీపింగ్‌లో చేసిన తప్పిదాలతో విజయం ఢిల్లీని వరించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన సమయంలో చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. స్ట్రైక్‌లో మోహిత్ శర్మ ఉండగా.. బంతిని స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌కు ఇచ్చాడు. తొలి బంతిని మోహిత్ శర్మ క్రీజ్ దాటి ముందుకు ఆడేందుకు ప్రయత్నించగా.. బాల్ మిస్ అయింది. అయితే పంత్ బంతిని అందుకుని స్టంపింగ్ చేయలేకపోయాడు. ఎల్బీ కోసం రివ్యూ కోరినా.. నాటౌట్‌గా తేలింది. తరువాత బంతికి మోహిత్ శర్మ సింగిల్ తీయగా.. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు పడగొట్టి ఢిల్లీని కష్టాల్లోకి నెట్టిన శార్దుల్ ఠాకూర్‌కు పంత్ రెండు ఓవర్లే ఇవ్వడం విమర్శలకు దారి తీస్తోంది. చివరి రెండు ఓవర్లలో 22 పరుగులు అవసరమైనప్పుడు కూడా శార్దుల్ ఠాకూర్‌ను తీసుకురాలేదు. అనుభవం లేని ప్రిన్స్ యాదవ్‌కు బంతి అప్పగించగా.. 16 పరుగులు సమర్పించుకున్నాడు. చివరి ఓవర్ అయినా శార్దుల్‌తో వేయించుకుండా.. స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌తో వేయించాడు. ఫస్ట్ బాల్‌కే స్టంపింగ్ రూపంలో గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసి.. పరోక్షంగా తన పాత టీమ్ ఢిల్లీ విజయానికి కారణమయ్యాడు. మ్యాచ్ తర్వాత లక్నో యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ ముగ్గురు కలిసి మాట్లాడుకున్నారు. గతేడాది మాజీ కెప్టెన్ కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా మధ్య జరిగిన సంభాషణను గుర్తు చేసింది. అయితే వాళ్లు ఏం మాట్లాడుకున్నారో తెలియదు గానీ.. నెట్టింట మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. 'నా రూ.27 కోట్లు నాకు ఇచ్చేయ్..' అంటూ మీమ్స్ క్రియేట్ చేశారు. సంజీవ్ గోయెంకాపై మరోసారి నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ సంచలన విజయం

### లక్నోపై ఒక వికెట్ తేడాతో ఢిల్లీ విజయం

#### మార్ష్ కళ్లు చెదిరే బ్యాటింగ్..

నరాలు తెగే ఉత్కంఠగా విశాఖపట్టణంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. విజయంపై ధీమాగా ఉన్న లక్నోను అశుతోష్ చావుదెబ్బ తీశాడు. తన దూకుడు బ్యాటింగ్‌తో ఓటమి ఖరారు అనుకున్న మ్యాచ్ ఒక్కసారిగా తిప్పి పడేశాడు. తీవ్ర ఉత్కంఠ కలిగించిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ సంచలనం చేసింది. మార్ష్ కళ్లు చెదిరే బ్యాటింగ్.. పూరన్ పూనకాలతో బ్యాటింగ్‌లో దుమ్మురేపినా కూడా అవి వృథా అయ్యాయి. లక్నోపై ఒక



వికెట్ తేడాతో ఢిల్లీ విజయం సాధించి అబ్బురపరిచింది. విశాఖపట్టణంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలలో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ 30 బంతుల్లో 75 స్కోర్ అత్యంత వేగంగా పరుగులు రాబట్టగా.. మిచెల్ మార్ష్ అదే స్థాయిలో 36 బంతుల్లో 72 పరుగులు చేశాడు. వీరిద్దరూ కలిసి ఒకదశలో జట్టుకు భారీ స్కోర్ అందిస్తారని అందరూ భావించారు. మెగా వేలంలో అత్యధిక ధరతో రికార్డులు తిరగరాసిన రిషబ్ పంత్ డకౌట్ కావడం అందరినీ షాక్‌కు గురి చేసింది. డేవిడ్ మిల్లర (27), మర్‌క్రమ్ (15) కొంత పరుగులు జోడించారు. భారీగా పారుతున్న లక్నో పరుగులకు ఢిల్లీ బౌలర్లు కళ్లెం వేశారు. మిచెల్ స్టార్ 3 వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టాడు. ముకేశ్ కుమార్ ఒక వికెట్ తీయగా.. అరంగేట్ర బౌలర్ విప్రజ్ నిగమ్ ఒక వికెట్ తీయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెప్టెన్ అక్షర్ పటేల్ ఒక వికెట్ కూడా తీయలేదు.

# రాజస్థాన్ పై ఇసాన్ కిషన్ సెంచరీ

#### జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు

పలు కారణాలతో కొన్నాళ్లుగా టీమిండియాకు ఇషాన్ కిషన్ దూరమైన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025లో తన తొలి మ్యాచులోనే సెంచరీతో అదరగొట్టి అందరి దృష్టిలో పడ్డాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ లో కీలక ఆటగాడిగా ఉన్న అతను ఆ జట్టు రిటైన్ చేసుకోకపోవడం వల్ల ఐపీఎల్ మెగా వేలంలోకి వచ్చాడు. వేలంలో ఇసాన్ కిషన్ ను హైదరాబాద్ 11.25కోట్లకు కొనుగోలు చేసింది. ఈ భారీ ధరకు న్యాయం చేస్తూ తొలి మ్యాచులోనే సెంచరీ చేశాడు. ఈ సూపర్ ఇన్నింగ్స్ తో ఇషాన్ ను మళ్లీ టిమిండియాలోకి తీసుకోవాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. టీమిండియా తరపున చివరగా 2023 నవంబర్ లో ఆడిన ఇషాన్ కిషన్ ఆ తర్వాత జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. కొన్నేళ్ళ క్రితం వరకు వన్డేలు, టీ20ల్లో భారత జట్టులో కీలకంగా వ్యవహరించాడు. వికెట్ కీపర్ గా, బ్యాటర్ గా రాణించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన అతికొద్ది మంది బ్యాటర్లలో ఇసాన్ కూడా ఒకరు. జాతీయ జట్టుకు ఆడనప్పుడు దేశవాళీలో ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆ మాటలను ఇషాన్ ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించింది. దీంతో 2024లో ఇషాన్ ఐపీఎల్ లో ఆడాడు ఆ తర్వాత వెనక్కి తగ్గిన కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. బుచ్చిబాబు టోర్నీలోనూ రాణించాడు. దీంతో దులీప్ ట్రోఫీలోనూ చోటు దక్కింది. ఇండియా సి తరుపున 126 బంతుల్లో 111 పరుగులు చేసి జాతీయ జట్టులోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సెలక్టర్లకు సందేశం ఇచ్చాడు. తర్వాత రంజీ ట్రోఫీలో ఝూర?ండ్ కు కెప్టెన్సీ వహించి సెంచరీతో అదరగొట్టాడు. విజయ్ హాజారే ట్రోఫీలో సెంచరీ చేశాడు. ఇప్పుడు ఐపీఎల్ లోనూ మెరుపు సెంచరీతో అలరించాడు. ఈ మెగా టోర్నీలో మునుముందు ఇదే జోరు కొనసాగిస్తే మళ్లీ ఇషాన్ జాతీయ జట్టులోకి రావడం ఖాయమని క్రీడా పండితులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# టీమ్ కూర్పుపై పంజాబ్ అయోమయం

#### ఓపెనర్ల పై ఇంకా రాని స్పష్టత

ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, ఫైనలిస్టు పంజాబ్ కింగ్స్ మధ్య పోరు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ కు అన్ని రకాలుగా సిద్ధమయ్యామని పంజాబ్ సహాయక కోచ్ బ్రాడ్ హాడిన్ తెలిపాడు. అయితే జట్టులో ఓపెనర్లుగా ఎవరు వస్తారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని పేర్కొన్నాడు. అయితే టీమ్ కాంబినేషన్ ను బట్టి ఆస్ట్రేలియా బ్యాటర్లు మార్కస్ స్టొయినిస్, జోష్ ఇంగ్లీస్ ఓపెనర్లుగా దిగే అవకాశముంది. హాడిన్ కూడా ఇదే విషయాన్ని చెప్పుకొచ్చాడు. స్టొయినిస్, ఇంగ్లిస్ ఓపెనర్లుగా దిగేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని పేర్కొన్నాడు. ఇక ఈ సారి తమ జట్టు మరింత పటిష్టంగా ఉందని, పరిస్థితులకు తగినట్లుగా ఆడే ఆటగాళ్లతో నిండిందని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇక కొత్తగా వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పై ప్రశంసలు కురిపించాడు. జట్టులో విభిన్న ప్రాంతాలకు చెందిన ప్లేయర్లు ఉన్నప్పటికీ, వారందరినీ ఒకేతాటిపైకి శ్రేయస్ నడిపించాడని హాడిన్ ప్రశంసించాడు. ఇక ఆటగాళ్లంతా గుజరాత్ తో మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపాడు. ఇక తమ సన్నాహక క్యాంపు బాగా నడిచిందని ఆటగాళ్లు, ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ అండర్ డాగ్స్ గా బరిలోకి దిగుతోంది. జట్టులో కొంతమందే గుర్తింపు గల ప్లేయర్లున్నారు. ఓపెనర్లుగా ఇంగ్లీస్, స్టొయినిస్ తోపాటు ప్రభు సిమ్రాన్ సింగ్ కు ప్రయత్నించవచ్చు. మిడిలార్డర్లో శ్రేయస్, నేహాల్ వధేరా, మ్యాక్స్ వెల్, శశాంక్ సింగ్ లతో బలంగా ఉంది. బౌలర్లలో మార్కో యాన్సెన్, విజయ్ కుమార్ వ్యాస్, అర్షదీప్ సింగ్, యజ్వేంద్ర చాహల్ లతో పటిష్టంగానే ఉంది. అయితే నిలకడ లేమీ జట్టు ప్రధాన బలహీనత. గతేడాది కేకేఆర్ కు కప్పు అందించిన శ్రేయస్, టీమ్ లోకి వచ్చి సారథ్య బాధ్యతలు స్వీకరించడం ప్లస్ పాయింట్. లీగ్ లో 17 ఏళ్లుగా ఆడుతున్న కప్పు కొట్టకపోవడంతో ఈ సారి ఎలాగైనా ఆ లోటును తీర్చుకోవాలని జట్టు యజమాని ప్రీతీ జింటా రూ.26.75 కోట్లతో శ్రేయస్ కొనుగోలు చేసి, సారథ్య బాధ్యతలు అప్పగించారు. గత సీజన్ లో ఆడిన కొంతమంది ప్లేయర్లును విడుదల చేసి, కొత్త జట్టుతో టైటాన్స్ బరిలోకి దిగుతోంది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్,వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది. అయితే జట్టులో ఫినిషర్ రోల్ పోషించే ఆటగాళ్లు లేకపోవడం కాస్త మైనస్ పాయింట్. సొంతగడ్డపై జరుగుతున్న ఈ మ్యాచ్ లో టైటాన్స్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతోంది.

## ఇంపాక్ట్ ప్లేయర్ తో స్కోరుపై ప్రభావం లేదు

#### ఇంపాక్ట్ ప్లేయర్ నియమంపై ఎంఎస్ ధోని

ఐపీఎల్‌లో 5 సార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఎంఎస్ ధోని ఇంపాక్ట్ ప్లేయర్ నియమావళిపై ఆసక్తికరమైన కామెంట్స్ చేశాడు. ఈ రూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పదంగా మారుతోంది. ఇది మ్యాచ్‌లో మజాను తీసుకొస్తుందని కొందరు అభిప్రాయపడుతుంటే... ఇది ఆల్‌రౌండర్లకు నష్టం కలిగిస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు. ధోనీ అభిప్రాయం ప్రకారం, ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా కాదు, ఇదంతా ఆటగాళ్ల మానసిక మార్పే కారణమని అని ధోనీ అన్నాడు. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదని తేల్చి చెప్పాడు. తాను ఇంపాక్ట్ ప్లేయర్ అనే భావన కూడా లేదని వివరించారు. జియో-హాట్‌స్టార్‌లో 'ది ఎంఎస్డీ ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడిన ఎంఎస్ ధోని, "ఇంపాక్ట్ ప్లేయర్ నియమం అమలులోకి వచ్చినప్పుడు, ఆ సమయంలో దాని అవసరం లేదని నేను భావించాను. ఈ నియమం కొన్నిసార్లు మాత్రమే హెల్ప్ అవుతుంది. కానీ ఎక్కువగా అలా జరగదు. నేను ఇప్పటికీ వికెట్ కీపింగ్ చేస్తున్నాను కాబట్టి, నేను ఇంపాక్ట్ ప్లేయర్ కాదు. నేను ఫీల్డింగ్‌లో కూడా ఉండాలి" అని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609